ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 37.0
కనిష్ఠం : 22.0

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : 6:19 (శుక్ర)
సహరి : 4:55 (శని)

వేసవి గట్టెక్కేనా ?
పట్టణాల్లో తాగునీటి సమస్యపై ఆంధ్రజ్యోతి ఫోకస్

8

కోడ్ ముగిసింది
అధికారుల నిర్ణయాలు, ఆచరణ ఇక వేగవంతం
9


ప్రమాద స్థలిని పరిశీలిస్తున్న పోలీసులు

విషాద జర్నీ..

హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు వస్తూ మృత్యువాత

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్ బస్సు
- బస్సు డ్రైవర్‌తో సహా ముగ్గురు ప్రయాణికుల మృతి
- 21 మందికి తీవ్ర గాయాలు.. చొదిమెళ్ల వద్ద ప్రమాదం


ధ్వంసమైన లారీ


ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన బస్సు

ఏలూరు క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జీవనోపాధికి తమ స్వగ్రామాలను విడిచి మహా నగరానికి వెళ్లారు. వారంతా తమ స్థాయికి తగిన వృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారు. తమ స్వస్థలాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఎంతో సంతోషంగా బయల్దేరి వస్తున్నారు. అయితే మార్గమధ్యలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

హైదరాబాద్ నుంచి కాకినాడకు రమణ ట్రావెల్స్ బస్సు బుధవారం రాత్రి 34 మంది ప్రయాణికులతో బయలుదేరింది. ఏలూరు సమీపంలోని చొదిమెళ్ల వద్ద జాతీయ రహదారిపై విజయవాడ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ టైర్లు పేలిపోవడంతో రోడ్డుపై నిలిపివేశారు. లారీని అక్కడే ఉంచి డ్రైవర్, క్లీనర్ పక్కనే ఉన్న డివైడర్ వద్దకు వెళ్లి నిద్రించారు.రమణ ట్రావెల్ బస్సుకు ముందు వెళ్తున్న మరో బస్సు డ్రైవర్ లారీని గమనించి ఒక సారిగా కుడివైపునకు వెళ్లి ఆ లారీని తప్పించి ముందుకెళ్లిపోయాడు. అయితే ఆ బస్సు వెనుకే వస్తున్న రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ లారీని తప్పించలేక వేగంగా ఢీ కొనడంతో బస్సు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ప్రైవేటు బస్సు డ్రైవర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు మృతి చెందగా మరో 21 మంది తీవ్రంగా గాయ పడ్డారు. క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి హైవే పెట్రోలింగ్ టీమ్ తరలించారు.

బంధువుల ఇంట్లో పెళ్లికి వస్తూ..



కాకినాడ జిల్లా కాజులూరు మండలం కాలావారిపేట పల్లిపాలానికి చెందిన జుత్తిగ భవాని (38)కి భర్త చిన అప్పారావు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ చదువుతుండగా, చిన్న కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతు న్నాడు. కొంతకాలం నుంచి హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. బంధువుల ఇంట్లో వివాహం జరుగుతుందని ఆ వివాహానికి భవాని హాజరయ్యే నిమిత్తం బయలుదేరి వస్తూ మార్గమధ్యలో మృత్యువాత పడింది.

విగ్రహ ప్రతిష్ఠకు వస్తూ..



కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావిపల్లికి చెందిన మటపర్తి భవాని (23) హైదరాబాద్‌లోని టీసీఎల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తోంది. ఆమె తండ్రి రైతు. తల్లి గృహిణి. సోదరుడు డిగ్రీ చదువుతున్నాడు. తమ గ్రామంలో విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం హైదరాబాద్ నుంచి బయలుదేరి బస్సులో వస్తూ మార్గమధ్యలోనే మృత్యువాత పడింది. ఆమె తండ్రి రాజు ఆస్పత్రికి చేరుకుని కుమార్తె మృత దేహాన్ని చూసి తల్లడిల్లిపోయాడు.

క్షతగాత్రులు వీరే..

ప్రమాదంలో 21 మంది తీవ్ర గాయాలయ్యారు. వీరిలో ముగ్గురు పిల్లలు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. కోలా సురేఖ, కోలా రాజబాబు, కోలా లిఖిత, పనమనీడి ఆదిలక్ష్మి, మద్దాల కీర్తి, మాచర్ల సుజాత, మండపాక బాలాజీ, మండపాక శ్రీదేవి, మండపాక హరిణి, మండపాక శశిరేఖ, ఆర్నాలకంటి శ్రీలక్ష్మి, కోట వేణి, జి.మణికంఠ (క్లీనర్)పువ్వుల శ్యామ్‌కుమార్, శీలం ప్రకాష్, ఎం.ప్రతాప్, పి.అక్కమ్మ, పి.హేమలత, గొణజ విజయ్‌కుమార్, రామిశెట్టి సోమసత్యనారాయణ, టి.రవికుమార్ గాయాలపాలయ్యారు.

హైవే పెట్రోలింగ్ వైఫల్యం

16వ నెంబర్ జాతీయ రహదారి మెయింటినెన్సును నిర్వహించే సంస్థ జాతీయ రహదారి వెంబడి నిరంతరం గస్తీ కొనసాగిస్తూ ఉండాలి. ఎక్కడైనా ఏదైనా వాహనం ఆగిపోయిన వెంటనే అక్కడ తగిన రేడియం స్టిక్కర్లతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. అవసరమైతే ఆ వాహనాన్ని క్రేన్లతో పక్కకు తీయించాలి. టోల్‌గేట్ల వద్ద సొమ్ములు వసూలు చేస్తున్న సంస్థయే ఈ బాధ్యతలను చేపట్టాలి. తూతూ మంత్రంగా రహదారిపై పెట్రోలింగ్ పెట్టారు. వాస్తవానికి పది కిలోమీటర్లు ఒక పెట్రోలింగ్ వాహనం ఉండాల్సి ఉండగా ఏకంగా 30 కిలోమీటర్లకు ఒక వాహనాన్ని నామమాత్రంగానే పెట్టారు. వీరు కూడా టోల్‌గేటు వద్దో ఇతర ప్రాంతంలో వాహనం పెట్టుకుని ఉంటున్నారే తప్ప పెట్రోలింగ్ చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా చొదిమెళ్ల వద్ద నిలిచిన లారీని హైవే పెట్రోలింగ్ సిబ్బంది సకాలంలో తొలగించినా, అక్కడ తగిన జాగ్రత్తలు తీసుకున్నా ఈ ప్రమాదం జరిగేది కాదని నిపుణులు చెబుతున్నారు.


క్షతగాత్రులను పరామర్శిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

మంత్రులు, ఎంపీ దిగ్భ్రాంతి

ప్రైవేటు బస్సు ప్రమాదంపై రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంతో మరణించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాద ఘటన గురించి జిల్లా అధికార యంత్రాంగాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన క్షతగాత్రులను కలెక్టర్ వెట్రిసెల్వి పరామర్శించారు. వారి అందుతున్న వైద్య సదుపాయాన్ని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

జాతరకు వస్తూ..



భీమడోలులోని గుర్రాల చెరువునకు చెందిన బొంతు భీమేశ్వరరావు (43)కు భార్య వెంకటలక్ష్మి, కుమా రుడు పార్థసారథి విజయవాడ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాస్తున్నాడు. కుమార్తె జేష్ఠవి 9వ తరగతి చదువుతోంది. భీమేశ్వరరావు హైదరాబాద్‌లో పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తమ గ్రామంలో ఈనెల 9వ తేదీ నుంచి జాతర ఉండడంతో గ్రామానికి రావాలని బంధువులకు ఫోన్లు చేసి ఆహ్వానించారు. అందరికీ నూతన వస్త్రాలు పెట్టాలని ఆ కుటుంబ సభ్యులు భావించారు. హైదరాబాద్‌లో బయలుదేరిన భీమేశ్వరరావు గత రెండు నెలల నుంచి కష్టపడిన సొమ్మును తన బ్యాగ్‌లో పెట్టుకుని బయలుదేరుతూ తన కుమార్తెతో మూడుసార్లు ఫోన్‌లో మాట్లాడాడు. కుమార్తెకు ఇష్టమైన కేకును హైదరాబాద్ నుంచి తీసుకొస్తున్నానని చెప్పాడు. తండ్రి రాక కోసం గురువారం ఉదయం నుంచే ఎదురు చూస్తు న్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేదు. చివరకు పోలీసులు ఫోన్ చేసి ఆస్పత్రికి రావాలని చెప్పడంతో అక్కడకు చేరుకున్న వారు భీమేశ్వరరావు మృత దేహాన్ని చూసి తల్లడిల్లిపోయారు. ఆ కుటుంబానికి ఇంటి పెద్ద కోల్పోవడంతో కుటుంబం మొత్తం దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోయింది.



- రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ కాకినాడకు చెందిన ముంగంటి మధుసూదన్ (38) కూడా మృత్యువాత పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతను ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో కొట్టుమిట్టాడుతూ కొద్ది సేపటిలోనే మృత్యువాత పడ్డాడు. అయితే అతని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే రమణ ట్రావెల్స్‌కు చెందిన వారు ఒక్కరు కూడా రాకపోవడం గమనార్హం. వారుకు సంబంధించిన సెల్‌ఫోన్లు అన్ని స్విచ్ ఆఫ్ చేశారు.





ఏలూరు ఆస్పత్రిలో క్షతగాత్రులు

‘గురుకుల’ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు అర్బన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి (ఆంగ్లమాధ్యమం), ఇంటర్మీడియట్ ప్రథమ సంవ త్సరం కోర్సుల్లో ప్రవేశాలకు బాలబాలికల నుంచి దర ఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డి నేటర్ బి.ఉమాకుమారి తెలిపారు. ఏప్రిల్ 6న ఉద యం 10 నుంచి 12 గంటల వరకు 5వ తరగతి, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు ఇంటర్మీడియట్ ప్రవేశపరీక్షలు జరుగుతాయన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 13లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి పశ్చిమలో పెదవేగి, చింతలపూడి, పోలసానిపల్లి, వట్లూరు, ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం, నూజివీడు, ఆరుగొలను, న్యూ ఆరుగొలను, ఎల్.బి.చర్ల, నరసాపురంలలో బాలబాలికలకు వేర్వేరుగా పాఠశాలలు, పెదవేగి, పోలసాని పల్లి, వట్లూరు, ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం, నూజి వీడు, ఆరుగొలను, ఎల్.బి.చర్ల, నరసాపురంలలో జూనియర్ కళాశాలలున్నాయని తెలిపారు.

డీపీఎంవోగా డాక్టర్ బాలప్రకాశరావు బాధ్యతల స్వీకరణ

ఏలూరు అర్బన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీపీఎంవో (డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్స్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్)గా డాక్టర్ పి.బాలప్రకాశరావు గురువారం విధులు చేపట్టారు. ద్వారకాతిరుమల పీహెచ్‌సీ వైద్యాధి కారిగా పని చేస్తున్న ఈయనను ఫారిన్ సర్వీసులో డీపీఎంవోగా డిప్యూటేషన్‌పై పరిమితకాలానికి నియమిస్తూ వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

కొల్లేరులో ఉద్రిక్తత

- చేపల చెరువు గట్లను ధ్వంసం చేసేందుకు అటవీశాఖ అధికారుల యత్నం
- అడ్డుకున్న గోకర్ణపురం గ్రామస్థులు

కైకలూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): కొల్లేరులో చేపల చెరువులను ధ్వంసం విషయంలో గ్రామస్థులకు, అటవీశాఖ అధికారుల మధ్యన కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గురువారం కైకలూరు మండలం శృంగవరప్పాడు శివారు గోకర్ణపురంలో కొల్లేరు అభయారణ్యంలో చేపల చెరువులను ధ్వంసం చేసేందుకు కైకలూరు అటవీశాఖ రేంజర్ రామలింగాచార్యులు తన సిబ్బందితో వెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని కొల్లేరులో ఎక్కడా తామ చేపల చెరువులు తవ్వలేదని 2006 కొల్లేరు ఆపరేషన్‌లో ధ్వంసం చేసిన చెరువుల్లో అరకొర ఉన్న నీటిలో ఉన్న చేపలను పట్టుకొని జీవనం సాగిస్తున్నామని వాటిని కూడా ధ్వంసం చేసి జీవనోపాధిని దెబ్బతీయవద్దని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొల్లేరు అక్రమ చెరువులను ధ్వంసం చేయవలసిందేనని అటవీశాఖ అధికారులు పట్టుబడడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్ర టీడీపీ వడ్డీ సాధికారిత సమితి కన్వీనర్ బలే ఏసురాజు సంఘటన స్థలానికి చేరుకుని అటవీశాఖ అధికారులను సముదాయిం చేందుకు ప్రయత్నించారు. అటవీశాఖ అధికారులు ససేమిరా అనడంతో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. మరో రెండు నెలల పాటు అవకాశం ఇస్తే అరకొర నీటిలో ఉన్న చేపలను పట్టుబడి చేసుకుంటామని అప్పటివరకు అధికారులు తమకు అవకాశం కల్పించాలని ఏసురాజు వివరించారు. రెండు నెలల సమయం ఇచ్చేందుకు అవకాశం లేదని ఇప్పటికే కోర్టు ఆదేశాలను ఆచరించవలసిన పరిస్థితులన్నాయని అటవీశాఖ అధికారులు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో ప్రత్యేక పిల్ వేయనుందని అప్పటివరకు అధికారులు చెరువుల జోలికి రాకుండా ఆగాలని కోరారు. దీంతో అధికారులు వెనుదిరిగారు. జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్, కొల్లేరు లంక గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కైకలూరు పోల్‌రాజ్ డ్రైనేజీ సమీపంలో కాంటూరు పరిధిలోని 16 ఎకరాల అక్రమ చేపలచెరువును ధ్వంసం చేసినట్లు డీఆర్‌వో రంజిత్‌కుమార్ తెలిపారు.


గోకర్ణపురంలో అటవీశాఖ అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర వడ్డీ సాధికారిత సమితి కన్వీనర్ బలే ఏసురాజు

కల్లుగీత మద్యం దుకాణాలకు లాటరీ

14 లైసెన్సులు జారీ


లాటరీ ద్వారా మద్యం లైసెన్సులు జారీ చేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, డీసీ శ్రీలత, సూపరింటెండెంట్ ఆవులయ్య

ఏలూరు, మార్చి 6 (ఆంధ్ర జ్యోతి) : జిల్లాలో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన 14 దుకాణాలను లాటరీ తీసి లైసెన్సుల జారీ ప్రక్రియను కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి గురువారం పూర్తి చేశారు. ఏలూరు షాపును ఉప్పాల శ్రీనివాస రావు, దెందు లూరు-తాతా సత్య నారాయణ, చింతల పూడి- జత్తిక వెంకటేశ్వరరావు, చింతలపూడి రూరల్- పామర్తి మణికంఠ, టి.నరసాపురం- మాదు రవికుమార్, నిడమర్రు- జుత్తిగ కౌశల్య, జంగారెడ్డిగూడెం-చింతపల్లి నాగరాజు, జంగా రెడ్డి గూడెం రూరల్- వీరంకి నాగార్జున, కొయ్యల గూడెం- మాకనబోయిన జ్ఞాన వరలక్ష్మి, మండవల్లి- వీరవల్లి శ్రీనివాస రావు, నూజివీడు-మిద్దే శ్రీనివాసరావు, చాట్రాయి- కొప్పిశెట్టి మీనా, ముసునూరు-తోరం ధర్మరాజు, ఆగిరిపల్లి- వాసంశెట్టి కృష్ణలకు లాటరీలో షాపులు దక్కాయి. 14 దుకాణాలకు లైసెన్సుల దరఖాస్తు ఫీజు కింద రూ.5 కోట్ల72 లక్షల 50 వేలు ఆదాయం లభించింది. ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, జిల్లా సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ పాండురంగారావు, సీఐ కృష్ణ ధనరాజ్ పాల్గొన్నారు.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008

సెక్యూర్డ్ స్థిరాస్తుల అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) క్రింద జారీచేయబడినది)

కు:

ఋణగ్రహీత: 1) M/s కుశాల్ పౌల్ట్రీ ఫార్మ్ యూనిట్ II, ప్రొప్రయిటర్: శ్రీ మొక్కపాటి కిరణ్ కుమార్, 8-44, అడవినెక్కలం-521212, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా), ఎపి. **2) శ్రీ మొక్కపాటి కిరణ్ కుమార్,** తండ్రి: వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం-521212, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా). ఎపి. (అన్ని ఋణాలకు పైన తెలిపిన వారు ఋణగ్రహీతలు), (హౌసింగ్ లోన్ అకౌంట్‌కు దిగువ తెలిపిన వారు సహ-ఋణగ్రహీతలు మాత్రమే), **సహ-ఋణగ్రహీతలు: 1) శ్రీమతి మొక్కపాటి నాగజ్యోతి,** భర్త: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. **2) శ్రీ మొక్కపాటి శ్రీనివాసరావు,** తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. **3) శ్రీమతి మొక్కపాటి దుర్గాభవాని,** తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. **4) శ్రీమతి అన్నే శివ కుమారి,** భర్త: సాయిబాబు, తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, డి.నెం.13-157/1, స్వామి దేవాలయం, గన్నవరం గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. మరియు **హామీదారు(లు): 1). శ్రీమతి మొక్కపాటి వన దుర్గా దేవి,** భర్త: ఎం. కిరణ్ కుమార్, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. (పైన హామీదారు హౌసింగ్ లోన్ అకౌంట్స్ మరియు SOD/ ATL అకౌంట్స్ కోసం) (క్రింద ఉన్న హామీదారులు SOD/ATL లోన్‌లకు మాత్రమే హామీదారులు). **1). శ్రీ మొక్కపాటి శ్రీనివాసరావు,** తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. **2). శ్రీమతి మొక్కపాటి నాగజ్యోతి,** భర్త: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. **3) శ్రీమతి మొక్కపాటి దుర్గాభవాని,** తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, 8-44, అడవినెక్కలం, యూనియన్ బ్యాంక్ వెనుక, ఆగిరిపల్లి (మం), ఏలూరు (జిల్లా)-521212. **4) శ్రీమతి అన్నే శివ కుమారి,** తండ్రి: లేటు ఎం. వెంకటేశ్వరరావు, భర్త: సాయిబాబు, డి.నెం.13-157/1, స్వామి దేవాలయం, గన్నవరం గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, పిన్: 521101. (హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 96010565535, అగ్రికల్చర్ టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96010565830, అగ్రికల్చర్ టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96010565896, అగ్రికల్చర్ టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96010566130, ఓవర్ డ్రాఫ్ట్ అకౌంట్ నెం. 96010565444)

"ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002" సందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం ఉద్దేశిత అమ్మకపు ముందస్తు ప్రకటన.

సార్/మేడమ్,

మీరు మా **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, ప్రజాశక్తినగర్ బ్రాంచ్, విజయవాడ** నుండి ఋణ సౌకర్యాలను పొందినారు. సదరు తెలిపిన షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టి పొందిన మంజూరు యొక్క నిబంధనలు మరియు షరతుల ప్రకారం మీ ఖాతా లేదు. మీరు బ్యాంకుకు బకాయిను చెల్లించడంలో విఫలమయ్యారు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసులో బకాయి మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మిమ్ములను కోరడమైనది. మీరు 60 రోజులలోగా బకాయి చెల్లించనట్లయితే బ్యాంకు తన హక్కును వినియోగించుకుని మీ సెక్యూరిటీలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. మీరు చెల్లింపులు చేయడంలో విఫలమైనందున, అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించిన సెక్యూరిటీలను స్వాధీనం చేసుకున్నారు. చట్టంలోని సెక్షను 13(4) ప్రకారం ప్రకారం, షెడ్యూలు సెక్యూరిటీల విక్రయాన్ని ప్రభావితం చేయడానికి మరియు ఖర్చులు, ఛార్జీలు మరియు బాకీ ఉన్న బ్యాలెన్సుల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రహించడానికి బ్యాంకుకు హక్కు ఉంది. దీని ప్రకారం, దిగువ సంతకందారు క్రింద వివరించిన షెడ్యూల్‌లోని సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించాలని ఉద్దేశించడమైనది.

ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల గడువు ముగిసిన ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా తర్వాత విక్రయం నిర్వహించబడుతుందని ఉద్దేశించబడింది. ఉద్దేశిత అమ్మకానికి పెట్టదల్చిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరాలు దిగువన తెలుపబడినవి.

హైపోథికేట్ చేయబడిన చరాస్తి వివరములు

CC: హైపోథికేషన్ రా మెటీరియల్, SIP, ఫినిష్డ్ గూడ్స్, రిసీవబుల్స్ (90 రోజులు) మరియు సంస్థ యొక్క ఇతర ఛార్జ్ చేయదగిన ప్రస్తుత ఆస్తులు. TL: హైపోథికేట్ చేయబడిన యూనిట్, ఫిక్చర్స్ మరియు ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్.

స్థిరాస్తి వివరములు:

ఆస్తి-1: షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 614/1997). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామంలో ఆస్తి. **1వ ఐటమ్:** గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.153/2లో ఎ.1.88 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 9099.2 చ॥గ॥ల విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** కోటగిరి వెంకట శోభనా చలపతిరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** కోటగిరి వెంకట శోభనా చలపతిరావు యొక్క ఆస్తి, **పడమర:** మొక్కపాటి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి, **ఉత్తరం:** మొక్కపాటి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి. పై నాలుగు హద్దుల మధ్య 9099.2 చ॥గ॥ లేదా 7608.11 చ॥మీ॥ల ఖాళీ స్థలం. **2వ ఐటమ్:** గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.152/1ఎ లో ఎ.3.95 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 19118 చ॥గ॥ల విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** కోటగిరి విజయ వెంకట్రావు యొక్క కొంత విస్తీర్ణం, నాగార్జున సాగర్ కాలువ కొంత విస్తీర్ణం, **దక్షిణం:** దోమ రాములు యొక్క ఆస్తి, **పడమర:** యనమదల గాంధీ యొక్క ఆస్తి ఇతరులు, **ఉత్తరం:** విస్సవరం రోడ్డు. పై నాలుగు హద్దుల మధ్య 19118 చ॥గ॥ లేదా 15985.13 చ॥మీ॥ల ఖాళీ స్థలం. **3వ ఐటమ్:** గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.152/1సిలో ఎ.0.14 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 677.6 చ॥గ॥ల విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** కోటగిరి విజయ వెంకట్రావు యొక్క కొంత విస్తీర్ణం, **దక్షిణం:** దోమ రాములు యొక్క ఆస్తి, **పడమర:** నాగార్జున సాగర్ కాలువ, **ఉత్తరం:** కోటగిరి విజయవెంకట్రావు యొక్క ఆస్తి. పై నాలుగు హద్దుల మధ్య 677.6 చ॥గ॥ లేదా 566.56 చ॥మీ॥ల ఖాళీ స్థలం. పై 1,2,3 ఐటెంలు కలిపి మొత్తం విస్తీర్ణం 28894.8 చ॥గ॥ లేదా 24159.80 చ॥మీ॥.

ఆస్తి-2: షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 1222/2008). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామం, ఆర్.యస్.నెం.381/2ఎ లో ఎ.0.8550 సెంట్లు విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** నాగార్జున సాగర్ కాలువ, **దక్షిణం:** కిలారు ప్రతిమాదేవి యొక్క ఆస్తి, **పడమర:** మొక్కపాటి వెంకటేశ్వరరావు, **ఉత్తరం:** సాదం వెంకటేసు యొక్క ఆస్తి. పై నాలుగు హద్దులలో దక్షిణం వైపు ఎ.0.8550 సెంట్లు లేదా 0.346 హెక్టార్లు.

ఆస్తి-3: ఎ షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 2856/1988). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.153/1ఎ లో ఎ.0.95 సెంట్లు లేదా 0.384 హెక్టార్లు విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** బండి శివ రామకృష్ణ ఆస్తి, **దక్షిణం:** మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి, **పడమర:** కోటగిరి కోటేశ్వరరావు & ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం.112/5లో ఎ.0.011/2 సెంట్లులో 1/8వ ఉమ్మడి హక్కులతో బావి, పై హద్దులలో ఎ.0.95 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 4598 చ॥గ॥ లేదా 3844.52 చ॥మీ॥ల ఖాళీ స్థలం అన్ని అనుషంగిక హక్కులు కలదు.

ఆస్తి-4: బి షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 2852/1988). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గొల్లనపల్లి గ్రామం, ఆర్.యస్.నెం.153/1బి లో ఎ.0.85 సెంట్లు విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** బండి శివ రామ కృష్ణ ఆస్తి, **దక్షిణం:** కోటగిరి వెంకట శోభనచలపతి రావు ఆస్తి, **పడమర:** కోటగిరి కోటేశ్వరరావు & ఇతరుల యొక్క ఆస్తి, **ఉత్తరం:** మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం.112/5లో ఎ.0.011/2 సెంట్లులో 1/8వ ఉమ్మడి హక్కులతో బావి, పై హద్దులలో ఎ.0.85 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 4114 చ॥గ॥ లేదా 3439.83 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఖాళీ స్థలంతో అన్ని అనుషంగిక హక్కులు కలదు.

ఆస్తి-5: సి షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 928/1984). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామంలో ఆర్.యస్.నెం. 111/1లో ఎ.0.70 సెంట్లు లేదా 0.283 హెక్టార్లు విస్తీర్ణం, ఆర్.యస్.నెం.111/4లో ఎ. 0.16 సెంట్లు, ఆర్.యస్. నెం.112/6 లో ఎ.0.89 సెంట్లు మరియు మొత్తం విస్తీర్ణం ఎ. 1.75 సెంట్లుకు హద్దులు. **1వ ఐటమ్:** ఆర్.యస్.నెం.111/1లో ఎ. 0.70 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 3388 చ॥గ॥ విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** కోటగిరి విజయ వెంకటరావు భూమి మరియు మొక్కపాటి వెంకటరావు ఆస్తి, **దక్షిణం:** కోటగిరి జగన్నాధరావు ఆస్తి, **పడమర:** గ్రామకంఠంలో కుమ్మరి బావి ఆస్తి, **ఉత్తరం:** కోటగిరి విజయ వెంకటరావు భూమి మరియు మొక్కపాటి వెంకటరావు ఆస్తి. పై హద్దుల కన్వర్షన్ విస్తీర్ణం 3388 చ॥గ॥ లేదా 2832.80 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో అన్ని హక్కులు కలదు. **2వ ఐటమ్:** ఆర్.యస్.నెం.111/4లో ఎ.0.16 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 774.4 చ॥గ॥ విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** మొక్కపాటి వెంకటరావు ఆస్తి, **దక్షిణం:** మొక్కపాటి వెంకటరావు యొక్క ఆస్తి, **పడమర:** కోటగిరి విజయ వెంకటరావు ఆస్తి, ఉత్తరం: కోటగిరి విజయ వెంకటరావు ఆస్తి. పై హద్దుల కన్వర్షన్ విస్తీర్ణం ఎ.0.16 సెంట్లు లేదా 774.4 చ॥గ॥ లేదా 647.49 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో అన్ని హక్కులు కలదు. **3వ ఐటమ్:** ఆర్.యస్.నెం.112/6లో ఎ.0.89 సెంట్లు, ల్యాండ్ కన్వర్షన్ 4307.6 చ॥గ॥ విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** బండి శివ రామ కృష్ణ యొక్క ఆస్తి, **దక్షిణం:** కోటగిరి వెంకట రమాదేవి ఆస్తి, **పడమర:** మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం:** కోటగిరి వెంకట రామారావు ఆస్తి. పై హద్దుల ల్యాండ్ కన్వర్షన్ విస్తీర్ణం ఎ.0.89 సెంట్లు లేదా 4307.6 చ॥గ॥ లేదా 3601.75 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో అన్ని హక్కులు కలదు. **4వ ఐటమ్:** ఆర్.యస్.నెం.154/1ఎ లో ఎ.0.19 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 919.6 చ॥గ॥ల విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** మొక్కపాటి వెంకటరావు ఆస్తి, **దక్షిణం:** కోటగిరి కోటేశ్వరరావు యొక్క ఆస్తి, **పడమర:** కోటగిరి విజయ వెంకటరావు ఆస్తి, ఉత్తరం: మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి. మరియు ఆర్.యస్.నెం. 103/1 మరియు 3/16వ వాటాలో బావి, ఆర్.యస్.నెం.103/1, 1/6వ జాయింట్ రైట్‌లో బావి. పై హద్దులలో ఎ.0.19 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ 919.6 చ॥గ॥ లేదా 768.90 చ॥మీ॥ల ఖాళీ స్థలం అన్ని అనుషంగిక హక్కులతో.

ఆస్తి-6: డి షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 2857/1988). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామంలో ఆర్.యస్.నెం. 112/5లో ఎ.0.96 సెంట్లు లేదా 4646.4 చ॥గ॥. హద్దులు: **తూర్పు:** బండి శివ రామ కృష్ణ ఆస్తి, **దక్షిణం:** మొక్కపాటి వెంకటేశ్వరరావు ఆస్తి, **పడమర:** కోటగిరి విజయ వెంకటరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **ఉత్తరం:** యనమదల గాంధీ ఆస్తి. మరియు ఆర్.యస్.నెం. 112/5లో 1/4వ ఉమ్మడి హక్కులతో బావి. పై హద్దులు ఎ.0.96 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 4646.4 చ॥గ॥ లేదా 3884.99 చ॥మీ॥ ఖాళీ స్థలంతో అన్ని అనుషంగిక హక్కులు కలదు.

ఆస్తి-7: ఇ షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, డాక్యుమెంట్ 1615/1990). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గన్నవరం మండలం, గొల్లనపల్లి గ్రామంలో ఆర్.యస్.నెం. 154/2లో ఎ. 0.27 సెంట్లు ల్యాండ్ కన్వర్షన్ 1306.8 చ॥గ॥ విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** మొక్కపాటి వెంకటేశ్వరరావు మరియు కోటగిరి వెంకట శోభనాద్రిరావు యొక్క ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** దొండపాటి తిరుపతిరావు ఆస్తి, **ఉత్తరం:** మొక్కపాటి వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి. పై హద్దులు ఎ. 0.27 సెంట్లులో ల్యాండ్ కన్వర్షన్ 1306.8 చ॥గ॥ లేదా 1092.65 చ॥మీ॥ల ఖాళీ స్థలంతో అన్ని అనుషంగిక హక్కులు కలదు.

ఆస్తి-8: షెడ్యూల్ - (యస్ఆర్ఓ. గన్నవరం, పార్టిషియన్ డీడ్ డాక్యుమెంట్ నెం.1298/2015). కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఆగిరిపల్లి మండలం, అడవినెక్కలం గ్రామం, డోర్ నెం.8-44, ఆర్.యస్.నెం.437/13లో 1679.94 చ॥గ॥ విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** మొక్కపాటి ధర్మారావు యొక్క ఆస్తి మరియు 15.9 అ॥ల వెడల్పు ఉమ్మడి మార్గం, **దక్షిణం:** మొక్కపాటి సుబ్రమణ్యం ఆస్తి, **పడమర:** మొక్కపాటి వెంకటేశ్వరరావు, తండ్రి: నాగేశ్వరరావు యొక్క ఆస్తి, **ఉత్తరం:** మొక్కపాటి సుభాష్ చంద్రబోస్. పై హద్దులలో 1679.94 చ॥గ॥ లేదా 1404.59 చ॥మీ॥ల స్థలంతో 880.6 చ॥అ॥ ప్లింత్ ఏరియా ఆర్.సి.సి. బిల్డింగ్ మరియు 388.74 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో ఎ.సి.సి. షెడ్ మరియు అన్ని అనుషంగిక హక్కులు కలదు.

ఆస్తి-9: షెడ్యూల్ - (యస్ఆర్ఓ. మైలవరం, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3591/2018). 1వ ఐటమ్: ఏలూరు జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి రెవెన్యూ పరిధి, సింహాద్రి అప్పారావు పేట గ్రామపంచాయతీ పరిధి, బొద్దనపల్లి గ్రామం, డోర్ నెం.3-156, అసెస్‌మెంట్ నెం.456, ఆర్.యస్.నెం.726-1 యందు సబ్ డివిజన్ 726-1ఎ లో ఎ.1.61 సెంట్లు లేదా 7792.4 చ॥గ॥ విస్తీర్ణంలో ఎ.సి.సి.రూఫ్ షెడ్ పౌల్ట్రీ ఫార్మ్. హద్దులు: **తూర్పు:** గుంటక భాస్కర్ రెడ్డి యొక్క ఆస్తి, **దక్షిణం:** మద్దా శ్రీనివాసరావు మరియు ఇతరుల యొక్క ఆస్తి, **పడమర:** దిరంగుల చెన్నారావు ఆస్తి, **ఉత్తరం:** బొర్రా నాగ జ్యోతి ఆస్తి. పై నాలుగు హద్దులలో 7792.45 చ॥గ॥ లేదా 6515.45 చ॥మీ॥ల స్థలంతో 28282.5 చ॥అ॥లో ప్లింత్ ఏరియా గల ఎ.సి.సి. పౌల్ట్రీ షెడ్‌తో అన్ని హక్కులు కలదు. **2వ ఐటమ్:** యన్‌టిఆర్ జిల్లా, మైలవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మైలవరం మండలం, గణపవరం గ్రామం, ఆర్.యస్.నెం.221/2ఎ లో ఎ.1.03 సెంట్లు విస్తీర్ణం మరియు ఆర్.యస్.నెం.221/2బి లో ఎ.2.36 సెంట్లు మరియు మొత్తం విస్తీర్ణం ఎ.3.39 సెంట్లు లేదా 16407.6 చ॥గ॥ స్థలంతో పౌల్ట్రీ ఫార్మ్ ఎ.సి.సి. షెడ్. హద్దులు: **తూర్పు:** గుంటక నారాయణ రెడ్డి & గుంటక వరణ రెడ్డి యొక్క భూమి, **దక్షిణం:** యార్లగడ్డ తిరుపతయ్య మరియు ఇతరుల యొక్క భూమి, **పడమర:** తమ్మారెడ్డి సింధు ప్రియ భూమి, **ఉత్తరం:** ఆర్ & బి రోడ్డు. పై నాలుగు హద్దులలో 16407.6 చ॥గ॥ లేదా 13718.88 చ॥మీ॥ల విస్తీర్ణ స్థలంతో 49538 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో ఎ.సి.సి. పౌల్ట్రీ షెడ్ మరియు అన్ని అనుషంగిక హక్కులు కలదు.

పై ఆస్తులు 1. మొక్కపాటి కిరణ్ కుమార్, 2. మొక్కపాటి నాగ జ్యోతి, 3. అన్నే శివ కుమారి, 4. మొక్కపాటి శ్రీనివాసరావు, 5. మొక్కపాటి దుర్గా భవాని, తరుపున జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంట్: మొక్కపాటి కిరణ్ కుమార్ పేర్లన గలదు.

తేది: 28-02-2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

వేసవి గట్టెక్కేనా ?

వేసవి వచ్చేసింది..ఇక నీటి కష్టాలు వెంటాడతాయి.. చెరువులు అడుగంటడం, మోటార్లు మొరాయించడం, పైప్‌లైన్లు లీకేజీ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకు సమస్యలతో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతుంటాయి. ఏటా వేసవి కాలంలో గ్రామాల నుంచి పట్టణాల వరకు దాహం కేకలు వినిపిస్తాయి.. పట్టణాల్లో తాగునీటి సమస్యలు.. నివారణ చర్యలపై ఆంధ్రజ్యోతి ఫోకస్



దెందులూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌లో అతి తక్కువగా నీటి మట్టం



నూజివీడు మంచినీటి సరఫరా పథకం పంప్ హౌస్

రోజు విడిచి రోజు నీటి సరఫరా

నూజివీడు టౌన్ (ఆంధ్రజ్యోతి): నూజివీడు పట్టణంలో తాగునీటి సరఫరా రోజువిడిచి రోజు సాగుతోంది. 2008లో నూజివీడు పట్టణానికి తాగునీటి సరఫరాకు సంబంధించి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రూ.57 కోట్లతో కృష్ణాజలాల తరలింపు పథకాన్ని ప్రకటించి పూర్తిచేసింది. అయితే పైప్‌లైన్ ఎలైన్ మెంట్‌లో లోపాలు కారణంగా నెలలో ఏదో ఒకరోజు తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పథకం పూర్తయిన నాటినుంచి ఇదే పరిస్థితి నెలకొంది. మరోవైపు పట్టణంలో కృష్ణా జలాలను పూర్తి స్థాయిలో నేటికి అందించలేదు. పట్టణంలోని బాపూనగర్, గొడుగువారి గూడెం ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నేటికి డైరెక్ట్ పంపింగ్ సిస్టమ్ ద్వారానే జరుగుతోంది. విజయవాడ నుంచి నూజివీడుకు నీటి సరఫరా జరిగే 51 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 10 కి.మీ మేర ఎలైన్‌మెంట్‌లో లోపాలు ఉండటంతో ఆ ప్రాంతంలో కొత్తపైప్‌లైన్ ఏర్పాటుతో పాటు పట్టణంలో 6 వేల గృహాలకు తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది. నూజివీడు పట్టణంలో కృష్ణాజలాలు వెళ్ళని, మిగిలిన ప్రాంతాలకు కృష్ణాజలాల తరలింపునకు సంబంధించి అమృత్ పథకంలో భాగంగా దాదాపు రూ.16 కోట్లతో మున్సిపల్ అధికారులు ప్రతి పాదనలు పంపారు. పరిపాలనా ఆమోదం పొంది ఆచరణ లోకి వస్తే నూజివీడు ప్రాంతంలోని అన్ని గృహాలకు నేరుగా కృష్ణా జలాలను అందించే అవకాశం ఉంది. నూజివీడు పట్టణంలో మొత్తం 32 వార్డులు ఉండగా, కేవలం 9 వార్డుల్లో మాత్రమే ప్రతిరోజూ కృష్ణాజలాలను పంపిణీ చేస్తున్నారు. బాపూనగర్, గొడుగువారి గూడెంలలో డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. పంప్‌హౌస్‌ల రిపేర్లు, పైప్‌లైన్ల లీకేజీలు వస్తే మాత్రం ఆ నాలుగురోజుల పాటు తాగునీటి సరఫరా నిలిచి పోతోంది.

అమృత్ పథకంలో ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు

కృష్ణా జలాలను ప్రతిఇంటికి సరఫరా చేయాలనే లక్ష్యంతో అమృత్ పథకంలో భాగంగా 6 వేల గృహాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రణాళికలను ఉన్నతాధికారులకు పంపాం. పథకం ఆచర ణలోకి వస్తే పైప్‌లైన్ ఎలైన్‌మెంట్ లోపాలు ఉన్నచోట నూతన పైప్‌లైన్ నిర్మాణం, శివారు ప్రాంతాలకు సైతం కృష్ణాజలాలను అందించే అవకాశం ఉంది.

- వంశీ, మున్సిపల్ ఏఈ, నూజివీడు

అందరికీ అందేదెప్పుడో ?



ఎర్రకాలువ జలాశయం

జంగారెడ్డిగూడెంలో వృథాగా పడి ఉన్న పైప్‌లు

జంగారెడ్డిగూడెం,(ఏలూరు) (ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం పట్టణంలో పెరుగుతున్న జనాభా ప్రకారం మంచినీటిని అందించ డానికి మున్సిపల్ అధికారులు ఆపసోపాలు పడుతున్నారు. ప్రస్తుతం పట్టణంలో సుమారు లక్ష వరకు జనాభా ఉన్నారు. ప్రతీ ఇంటికీ మంచినీరు అందే పరిస్థితి ప్రస్తుతం లేదు. ఇప్పటికే చాలామంది ప్రజలు బయటి ఆర్వో ప్లాంట్ల దగ్గర నీటిని కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ద్వారా అందించే మంచినీటిలో హైస్కూల్ దగ్గర ఉన్న మంచీనీటి ట్యాంకు, కాలేజీ దగ్గర ఉన్న వాటర్ ట్యాంకు నుంచి వచ్చే నీరు మాత్రమే తాగడానికి రుచికరంగా ఉంటాయి. ఆ నీరు పట్టణ ప్రజలందరికీ చేరడం లేదు.

ఎర్రకాలువ నీటి సరఫరాకు రూ.80.95 కోట్లు

జంగారెడ్డిగూడెం ప్రజలకు పూర్తిస్థాయిలో మంచీనీటిని అందించడానికి 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో వరల్డ్ బ్యాంకు నిధులు (ఏఐఐబి) ద్వారా రూ.80.95 కోట్లు మంజూరు చేసింది. జంగారెడ్డిగూడెం మండలం ఎర్రకాలువ జలాశయం నుంచి నీటిని తీసుకుని జలాశయం దగ్గరే రూ.53 కోట్లతో పంపింగ్ మెయిన్ ఏర్పాటు చేసి నీటిని శుద్ధి చేసి జంగారెడ్డిగూడెం వరకు పైప్‌లైన్ వేసి పట్టణంలోని ప్రతీ ఇంటికీ శుద్ధ నీరు ఇవ్వాలని సంకల్పించింది. దాదాపు 5 కిలోమీటర్ల మేర పట్టణంలో పైప్‌లైన్ కూడా వేశారు. 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. దీంతో ఈ పనులన్నీ నిలిచి పోయాయి. పైప్‌లైన్‌లో ఉపయోగించే పైపులు పట్టణంలోని అశ్వారావుపేట రోడ్డులో వృధాగా పడి ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలో ఈ పథకం మళ్ళీ వెలు గులోకి వచ్చింది. పూర్తి డీపీఆర్ పంపించమని సీఎం చంద్రబాబు ఆదేశాలతో రూ.85.35 కోట్లతో రీ ఎస్టిమేషన్ వేసి పంపించినట్లు జంగా రెడ్డిగూడెం మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ డీఈ కె.ఫణిభూషణరావు తెలిపారు.

వేసవి దాహార్తిని తీర్చడానికి అన్ని ఏర్పాట్లు చేశాం



ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో 33 బోర్లు, తొమ్మిది మంచినీటి ట్యాంకులు ఉన్నాయి. విద్యుత్ కోతలు ఏర్పడినప్పుడు ఇబ్బంది లేకుండా జనరేటర్‌ను అందు బాటులో ఉంచాం. మోటార్లు రిపేరు వచ్చినప్పుడు ఉపయోగించడానికి రెండు స్పేర్ మోటార్లు సిద్ధం చేశాం. కౌన్సిల్ ఆమోదంతో మరో రెండు స్పేర్ మోటార్లు కొనుగోలు చేస్తాం.

- కెవి.రమణ,మున్సిపల్ కమిషనర్, జంగారెడ్డిగూడెం

అధమస్థాయికి నీటిమట్టం

ఏలూరు టూటౌన్ : ఏలూరు నగరానికి తాగునీరు అందించే దెందులూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీటి మట్టం అధమస్థాయికి చేరుకుంది. దీంతో వేసవిలో రెండుపూటలా తాగునీరు సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. ఈ ట్యాంకులో నీరు పది అడుగులకు పడిపోయింది. రానున్న 10, 15 రోజులకు మాత్రమే సరిపడా తాగునీరు ఉంది. నగరంలో 3 లక్షల 24 వేల మంది జనాభా ఉన్నారు. ఒక్కొక్కరికి ప్రతీరోజు 135 లీటర్ల తాగు నీరందిస్తున్నారు. 2011 సంవత్సరానికి ముందు తాగునీటి సమస్య ఉంది. 2011లో 117 ఎకరాల్లో తాగునీరు తాగునీరు అందిం చేందుకు చెరువు తవ్వారు. అప్పటి నుంచి నగరప్రజలకు తాగు నీటికి ఇబ్బందులు లేవు. ఈ ఏడాది ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ గోదా వరి కాల్వలో సరిగా నీరు వదలకపోవడం ఒక కారణం అయితే రెండవది కాల్వలో నుంచి చెరువలోకి నీటిని తోడే మోటార్లు మొరాయించడం. ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారుల సమ న్వయలోపమే ఈ రోజు ఈ దుస్థితికి కారణం. తాగునీటి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బుధవారం అసెంబ్లీలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య తాగునీటి సమస్య గురించి వివరించారు. దీంతో జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు దెందు లూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును సందర్శించారు.

సరిగా తాగునీరు అందడం లేదు



మూడురోజుల నుంచి తాగునీరు సరిగా అందించడం లేదు. ఏదో ఒకపూట అరకొరగా ఇస్తున్నారు. గతంలో ఎప్పుడు ఇటువంటి పరిస్థితి లేదు. మున్సిపల్ అధికా రులను అడిగితే మరమ్మతులు చేస్తున్నాం అని చెబుతున్నారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

- మాణిక్య ఆనంద్, లంకపేట



సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పరిశీలిస్తున్న ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి


తాగునీటి సమస్య రానివ్వకండి : కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరుటూటౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో తాగునీరు, సాగు నీటికి ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కే.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు నగరానికి తాగునీరు అందించే దెందులూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. గోదావరి కాల్వద్వారా సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును నీటితో నింపేందుకు యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు నగరంతో పాటు జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. చేపల చెరువులకు అక్రమంగా నీటిని మళ్ళించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీవరకు కాల్వల్లో నీటిని విడుదల చేస్తామన్నారు. అనంతరం ఈనెల 25 నుంచి ఏప్రిల్ 25 వరకు నీటిని సరఫరా చేస్తామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భానుప్రతాప్, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, ఆర్‌డీవో అచ్యూత అంబరీష్, జిల్లా వ్యవసాయాధికారి అబీబ్ భాష, జిల్లా మత్స్యశాఖ జేడీ నాగలింగా చార్యులు,ఇంజనీర్లు సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎస్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, తహసీల్దార్ సుమతి పాల్గొన్నారు.

కాలం చెల్లిన పైప్‌లైన్లతో ఇబ్బందులు



చింతలపూడి, (ఆంధ్రజ్యోతి) : చింతలపూడి నగర పంచా యతీలో పెరుగుతున్న జనాభాకు తగినట్టు నీటి అవసరాలు పెంచాలి. ప్రస్తుతం నగర పంచాయతీలో 50 ఏళ్ల క్రితం నిర్మించిన పైపులైను ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. 2006లో మెయిన్ రోడ్డు విస్తరించిన తరువాత రెండో పక్క పైపులైను నిర్మాణం చేయక పోవడంతో మెయిన్ రోడ్డులో ఇప్పటికీ రోజువిడిచి రోజు మంచినీటి సరఫరా చేస్తున్నారు. ఈ ట్యాంకుకు రేచర్ల ఏరియా నుంచి బోరువేసి బోయగూడెం సమీపంలో ఉన్న ఈ ట్యాంకుకు నీరు చేరుతుంది. ఇక్కడే మరో రెండు ట్యాంకుల నిర్మాణం కూడా జరిగింది. ఇవికాక నగర పంచాయతీలో మొత్తం తొమ్మిది ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉన్నాయి. పట్టణంలో 8 వేల 850 నివాస గృహాలు ఉండగా, 3,300 ఇంటి కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వీధి కుళాయిలు నిర్వహణ, నీటి దుర్వినియోగంతో ఈ కనెక్షన్లు తగ్గిపోయాయి. ఐదు సచివాలయాల పరిధిలో తొమ్మిది ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు 34 మోటార్లు ద్వారా బోర్ల నుంచి ట్యాంకులకు ఎక్కిస్తారు. ఒక్కోసారి డైరెక్ట్‌గా పంపింగ్ చేసి నీటి సరఫరా ఇస్తుంటారు. పట్టణంలో రోజుకు 4.1 మిలియన్ లీటర్ల మంచినీరు అవసరం కాగా 2.7 మిలియన్ లీటర్ల నీటిని మాత్రమే సరఫరా చేయగలుగు తున్నారు. 70 మంది వాటర్ వర్క్ నిర్వహణలో పని చేస్తున్నారు. బోయగూడెం, పాతచింతలపూడి, భట్టువారిగూడెం, సుప్రియన్ పేట, వెలమపేట, నందమూరికాలనీ, ఆంథోనినగర్, నాగిరెడ్డిగూడెంలలో ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. పైపులైన్లు తరచూ లీకేజీలతో నీరు వృథాగా పోతోంది. బోయగూడెం సమీపంలో నిర్మించిన మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు మెయిన్‌లైనుకు మంచినీటి సరఫరా చేస్తారు. ఈ ఓవర్‌హెడ్ ట్యాంకులకు రేచర్ల సమీపంలో బోర్ల నుంచి పైపులైను ద్వారా ఈ ట్యాంకుల్లో నింపి నీటి సరఫరా చేస్తారు. నీరు తియ్యగా ఉండడం వల్ల ప్రజలు ఈ నీటిని ఇష్టపడుతుంటారు. మిగిలిన ప్రాంతాల వారు కూడా మాకు కూడా రేచర్ల నీరు ఇస్తారా అని అడుగుతుంటారు.



మాజీ మంత్రి పీతల సుజాత హయాంలో ప్రారంభించిన 90 వేల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్

అమృత్ 2.0 పథకం మంజూరు

చింతలపూడి పట్టణానికి అమృత్ 2.0 పథకం మంజూరైంది. దీనిపై మునిసిపల్ కమిషనర్ డి.పావని మాట్లాడుతూ తమ్మిలేరు రిజర్వాయరు నుంచి పట్టణంలో నీరు అందించడానికి నీటిపారుదల శాఖ ఉమ్మడి యాజమాన్యంతో సర్వే జరిగిందని తెలిపారు. ఇందుకు ఐదు ఎకరాల స్థలం కోసం ప్రతిపాదనలు చేశాం. రూ. 42 కోట్లతో ఈ పథకంలో కొత్త లైను ద్వారా నీరు వచ్చే అవకాశం ఉంది. అది పూర్తయితే పట్టణానికి శాశ్వత తాగునీటి సౌకర్యం ఏర్పడుతుంది. ప్రస్తుతం వేసవి ఎద్దడి దృష్టిలో పెట్టుకుని మూడు ట్యాంకర్లను, రెండు విద్యుత్ కొత్త మోటార్లను సిద్ధం చేశామని తెలిపారు.



నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నయీం అస్మి

నేర నియంత్రణలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : కేసుల సత్వర పరిష్కారానికి సాంకేతికతను వినియోగించుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పోలీసులకు సూచించారు.జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో గురువారం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వ హించారు. పెండింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్స్ ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వా రీగా పాత పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో దర్యాప్తు తీరుపై సంబంధిత పోలీసు అధికారులను ఆరా తీశారు. వీలై నంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని సూచిం చారు. నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయస్థానాలలో తగిన సాక్ష్యా ధారాలు ప్రవేశపెట్టి నేర్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో గుర్తు తెలియని మృతదేహాలు, కారణం తెలియని మరణం కేసులు, అనుమానా స్పద మృతి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా కేసుల్లో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వ కంగా మెలిగి ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మ కం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) భీమారావు, భీమవరం డీఎస్పీ రావూరి గణేష్ జయసూర్య, నర్సాపురం డీఎస్పీ శ్రీవేద, తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వి.పుల్లారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS
క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209309

పాఠకులకు ముఖ్య గమనిక
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీబీటీ

నిరుద్యోగుల్లో చిగురిస్తున్న ఆశలు

- కూటమి ప్రభుత్వం వర్క్‌ఫ్రమ్ హోమ్ సర్వే
- నిరుద్యోగుల వివరాలు నమోదు

ఏలూరు రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాకా ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. నిరుద్యో గులకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. దీనిలో భాగంగా గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వం వర్క్‌ఫ్రమ్ హోమ్ సర్వేను చేపట్టింది. జిల్లాలో నిరుద్యోగులు ఎంత మంది ఉన్నారు. ఎంతవరకు చదువు కున్నారు ? ఎటువంటి ఉద్యోగానికి వెళ్ళాలి అనుకుంటున్నారు? తదితర వివరాలను సర్వే బృందం సేకరి స్తోంది. గ్రామ, వార్డు సచివాలయశాఖ సిబ్బంది సర్వేను వేగంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 8వ తేదీ నాటికి సర్వే పూర్తిచేసి నివేదికను ప్రభుత్వానికి అందించేందుకు కార్యాచరణను రూపొం దించారు. నిరుద్యోగుల వివరాలు సేకరించేలా పని విభజన చేశారు. దూరప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులను సైతం వివరాలు, సంబంధిత కుటుంబ సభ్యుల నుంచి సేకరిస్తున్నారు. ఐటీ సెక్టార్లో ఉన్న వారి వివరాలను నమోదు చేస్తు న్నారు. ఇంటింటికి తిరిగి నిరుద్యోగుల విద్యార్హతను బట్టి ఎటువంటి ఉద్యోగం చేయాలనుకుంటున్నారో అడగడంతో పాటు శిక్షణ తీసుకుంటారా? అని అడి గి వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిరు ద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వర్క్‌ఫ్రమ్ హోమ్ సర్వేలో భాగంగా జిల్లాలో చదువుతున్న నిరుద్యోగులపై సర్వే చేస్తున్నారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారి విద్యార్హత సమా చారంతో ఆయా సచివాలయాలకు జాబితాలు చేరుకున్నాయి. డిప్లమా, డిగ్రీ, ఇంజనీరింగ్‌తో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసిన వారిలో గృహిణిలు ఉన్నారు. సచివాలయ సిబ్బంది, ఆయా అభ్యర్థుల వివరాలను నమోదు చేస్తున్నారు. వేలిముద్ర, ఐరిష్ తీసుకుంటున్నారు. సమగ్ర సర్వేలో భాగంగా వారి విద్యార్హ తను బట్టి వర్క్‌ఫ్రమ్ హోమ్‌కింద ఏ తరహా ఉద్యోగం కావాలని అడిగి తెలిసి నమోదు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అందించే శిక్షణకు హాజరవుతారని అడిగి వివరాలు సేకరిస్తుండడంతో నిరుద్యోగుల్లో ఆశలు మరింత చిగురిస్తున్నాయి. ఏదోఒక ఉద్యోగం వస్తుందన్న ఆశాభావం వారు వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది వర్క్‌ఫ్రమ్ హోమ్ సర్వే నిర్వహిస్తున్నారు.



సర్వే నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు

సర్వేలో భాగంగా..

విద్యార్హతలను బట్టి వారు ఏ శిక్షణ కోరుకుంటున్నారు? ఎటువంటి ఉద్యోగం కావాలనుకుంటున్నారో నమోదు చేసు కుంటున్నారు. ఐటీ సెక్టారా ? వర్క్‌ఫ్రమ్ హోమ్, ఇంటింటికి బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ ఉందా ? లేదా? ఇంట్లో ప్రత్యేక గది తదితర వివరాలు నమోదు చేస్తున్నారు. ఐటీ, ఐటీ ఎలక్ట్రికల్ సర్వీసెస్, ఇంజనీరింగ్ చదువు కున్న వారి నుంచి ప్రత్యేకంగా వివరాలను సేకరిస్తున్నారు.

టీటీడీకి ఎన్ఆర్ఐ రూ.కోటి విరాళం



కొవ్వూరు/ చాగల్లు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి వేంక టేశ్వరస్వామిని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు దర్శించుకు న్నారు. చాగల్లు మండలం టీడీపీ అధ్యక్షుడు నాదెళ్ళ శ్రీరామ్ సన్నిహితుడు, దుబాయ్‌లో స్థిరప డిన ఎన్నారై వినీత్ దంపతులు స్వామివారికి కోటీ లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి వినీత్, దివ్య దంపతులు టీటీడీ ఈవో వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును గురువారం అందజేశారు.నాదెళ్ళ శ్రీరామ్, మద్దిపట్ల సురేష్, ఆశోక్, పరిటాల గోపాల్, తదితరులు ఉన్నారు.

పక్షుల దాహార్తి తీర్చుతున్న జాకీర్



టి.నరసాపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి):వేసవితాపం అందిరికీ ఒక్కటే.. పశుపక్ష్యాదులు కూడా దాహంతో అలమ టిస్తుంటాయి..వేసవి కాలం వచ్చేసింది.. ఎక్కడా నీటి చుక్క కనిపించదు.. ఈ నేపథ్యంలో టి.నరసాపురం మండలం బండివారిగూడెం గ్రామంలో ఉపయోగంలో లేని వస్తువులతో పలు ప్రదేశాల్లో నీరు నింపి పక్షుల దాహార్తి తీర్చుతున్నారు వన సంరక్షణ సమితి సభ్యుడు, రాణా వెల్ఫేర్ సొసైటీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్.. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని ఆయన అన్నారు..

ఆత్మ..పరమాత్మ సంబంధమే సనాతన ధర్మం

ఇస్కాన్ అంతర్జాతీయ ప్రచారకుడు భక్త వికాసస్వామి



ఆత్మకు, పరమాత్మకు మధ్య ఉన్నదే సనాతన ధర్మం. కృష్ణతత్వం తెలుసుకోవాలంటే ఎన్నో జన్మలు పడుతుంది. మనిషి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేదే భగవద్గీత. భారత దేశంలో యువత ఎలా ఉండాలనేదానిపై భారత యువతకు సందేశం అనే పుస్తకాన్ని రచించాను. భగవన్నామస్మరణ మోక్ష మార్గానికి దారి వంటిదని ఇస్కాన్ అంతర్జాతీయ ప్రచారకుడు త్రిదిండి సన్యాసి భక్త వికాస స్వామి చెప్పారు. పాలకోడేరు మండలం గొల్లల కోడేరు ఇస్కాన్ మంది రంలో హరే కృష్ణ ఉత్సవానికి హాజరైన ఆయనను ఆంధ్రజ్యోతి పలకరించింది. పలు ఆధ్యాత్మిక విషయాలను వివరించారు.

- **ధర్మబద్ధమైన జీవనంతో భగవంతుని అనుగ్రహం**

కృష్ణ తత్వం తెలుసుకోవాలంటే ఎన్నో జన్మలు పడుతుంది. శ్రీ కృష్ణ పరమాత్మ అన్నింటిలో ఉంటాడు. సర్వాంతర్యామి. నేటి సమాజంలో మానవడు ఎలా ఉండాలి ? ఎలా జీవించాలి? అనేది తెలుసుకోవాలంటగే భగవద్గీత చదవాలి. జంతువుల్లా తినడం, పడుకోవడం, మైధునం చెయ్యడమేనా మనిషి ధర్మం.. మనం చెయ్యవలసిన ధర్మాలను పాటిస్తే భగవంతుని అనుగ్రహం కలుగుతుంది.

- **యువత సన్మార్గంలో పయనించాలి**

నేటి యువత చెడు వ్యసనాలకు దగ్గర అవుతున్నారు. దానినుంచి బయటప డాలి. వారు చదువుకున్న దానికి కావలసి ఉద్యోగాలు అందడం లేదు. ఉన్న దాంట్లో తృప్తి పడాలి. భగవన్నామ స్మరణ ఎంతో మనఃశాంతిని కలుగ చేస్తుంది. కలియుగంలో దయ, మంచితనం క్షీణిస్తాయి.జ్ఞాపకశక్తి తగ్గుతుంది. ఆయుఃప్రమాణాలు మారిపోతున్నాయి. అందుకే ప్రతీ ఒక్కరూ కృష్ణ సంకీర్తన చెయ్యడం శ్రేయస్కరం.

- **భగవద్గీత ప్రతీ ఒక్కరూ చదవాలి**

ఆత్మకు, పరమాత్మకు ఉన్న సంబంధమే సనాతన ధర్మం. దీనికి అంతమే లేదు. సమాజం కామ, క్రోధ మద,మాత్సర్యాలతో నిండి ఉంది. వాటిని త్యజించి చూస్తే ఆత్మజ్ఞానం కలుగుతుంది. భగవద్గీత చదివితే అందులోని సారం మనకు ఎంతో అనుభూతిని కలిగిస్తుంది. శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధన చేస్తుంటే అర్జునుడు అడిగే ప్రశ్నలకు పరమాత్మ సమాధానాలు మన నిత్య జీవన విధానాలకు దగ్గరగా ఉంటాయి. అందుకే భగవద్గీత మానవ జీవన మనుగడకు మార్గదర్శకం..

- భీమవరం టౌన్ (ఆంధ్రజ్యోతి)



ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న కోకో రైతులు

కదంతొక్కిన కోకో రైతులు

గింజల కొనుగోలు సమస్యపై ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కోకో గింజలు కొనుగోలు సమస్య పరిష్కారం కోరుతూ ఏలూరులో రైతులు కదం తొక్కారు. కోకో గింజలు, కోకో కాయలతో నిరసన తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు కిలో రూ.900 ధర ఇచ్చి విదేశీ గింజల దిగుమతులు ఆపాలంటూ నినాదాలు చేశారు. తొలుత కలెక్టరేట్ నుంచి ఫైర్‌స్టేషన్ మీదుగా ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలిపి కలెక్టరేట్ వద్ద ధర్నా కొనసాగించారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఏపీ రైతు సంఘం కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో గింజలు కొనుగోలు కంపెనీలు సిండికేట్‌గా మారి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కిలోకు రూ.900 ధర కల్పించి కొనుగోలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విదేశీ దిగుమతులు తక్షణమే నిలుపుదల చేసి రైతుల వద్దనున్న గింజలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కోకో రైతుల సంఘం నాయకులు డి.రామకృష్ణ, ఎస్.గోపాలకృష్ణ, జె.కాశీబాబు, గోపాల్‌రావు, అచ్యుత రామయ్య, కట్టా సుబ్బారావు, సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడుతూ గత ఏడాది ఖోఖో గింజలకు రూ.వెయ్యి ధర వచ్చిందన్నారు. ప్రస్తుత మార్కెట్లో రూ.900లకు ధర ఉన్నా ఖోఖో గింజలు కొనుగోలు కంపెనీలు ధర చెల్లించడం లేదన్నారు. తక్షణం సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోకో, కొబ్బరి రైతుల సంఘం నాయకులు జి.రమేష్‌రెడ్డి, కె.సతీష్, సుబ్బారావు, పెద్ద సంఖ్యలో కోకో రైతులు తరలివచ్చారు.

రైతు సమస్యలపై స్పందించిన కలెక్టర్

కోకో రైతు సమస్యలపై కలెక్టర్ కె.వెట్రిసెల్వి సానుకూలంగా స్పందించారు. రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు కలెక్టర్‌ను గురువారం కలిసి సమస్యలను విన్నవించారు. ఎరువుల ధరలు, కూలి ఖర్చులు పెరిగాయని, కోకో గింజలు కొనుగోలు సమస్యపై ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఉద్యానశాఖ కమిషనర్, ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కోకో గింజల కొనుగోలు కంపెనీలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్‌కు కె.శ్రీనివాస్, బొల్లు రామకృష్ణ, ఎస్.గోపాలకృష్ణ, జె.కాశీబాబు, ఎల్.గోపాలరావు వినతిపత్రం అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

భవన నిర్మాణాల ప్లాన్ అప్రూవల్‌కు

మునిసిపాలిటీ అనుమతి అక్కర్లేదు

ఏలూరుటూటౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణాల ప్లాన్ అప్రూవల్‌కు మునిసిపల్, కార్పొరేషన్ అనుమతులు అవసరం లేదని, లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌టీపీ)కు ప్లాన్ అప్రూవల్ అధికారం ప్రభుత్వం ఇచ్చిందని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.సాంబశివరావు అన్నారు. భవన నిర్మాణాల ప్లాన్‌ల అప్రూవల్ అంశాలపై ఏలూరు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీప్లానర్ శ్రీనివాస్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో గురువారం అవగాహన సదస్సు జరిగింది. సాంబశివరావు, శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్‌టీపీల ద్వారా మునిసిపల్ నిబంధనల ప్రకారం ప్లాన్ వేయించుకుని వారితోనే అప్రూవల్ చేయించుకుని నిర్మాణదారులు ఎటువంటి డివియేషన్‌లేకుండా ప్లాన్ ప్రకారమే నిర్మించుకోవాలన్నారు. ప్లాన్ ప్రకారం నిర్మించుకోకపోతే ఇంటి యాజమానులతో సహా ఎల్‌టీపీలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

ప్లానింగ్ అధికారులు ఎ.సత్యమూర్తి, సుధాకర్, సురేఖ, ఏసీపీ ఎం.సాయికృష్ణ, డీపీవో సాంబశివరావు, తదితరులు సూచలు ఇచ్చారు.

కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల 9మునిసిపాల్టీలు, ఏలూరు నగర పాలక సంస్థకు సంబంధించిన టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు, వార్డు ప్లానర్స్, సచివాలయ సెక్రటరీలు, ఎల్‌టీపీలు పాల్గొన్నారు.

రేపు జాతీయ లోక్ అదాలత్

ఏలూరు క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలో ఈనెల 8న జాతీయ లోక్ అదాలత్ జరగనుందని, అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్ఏసీ) ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం సునీల్‌కుమార్ చెప్పారు. జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటుపై గురువారం విలేకరుల సమావేశంలో సునీల్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌కు జిల్లా కోర్టులో 6 బెంచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. అన్ని కోర్టుల్లో 26 లోక్‌అదాలత్ బెంచ్‌లు ఏర్పాటుచేసి కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామన్నారు. 2500 కేసుల పరిష్కారం లక్ష్యంగా నిర్ణయించామన్నారు. వివిధ కారణాలతో కోర్టుకు రాలేని వారి కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కక్షిదారుల నుంచి వివరాలు తీసుకుని, రాజీకి సిద్ధపడితే కేసుల పరిష్కారం చేస్తామన్నారు. కేసుల పరిష్కారంపై ప్రజలకు అవగాహన నిమిత్తం కక్షిదారులు, పోలీస్, రెవెన్యూ, ఎంపీసీటీ కౌన్సిల్స్, బీమా కంపెనీల ప్రతినిధులు, న్యాయవాదులు, బ్యాంకర్స్, బీఎస్ఎన్ఎల్ చిట్ ఫండ్ కంపెనీల ప్రతినిధులు, కార్మికశాఖ, మునిసిపల్ అధికారులతో 69 సమావేశాలు నిర్వహించామన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాజీ మార్గం రాజమార్గమని, రాజీ కాదగిన కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకుని సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవా సదన్‌లో శాశ్వత లోక్ అదాలత్ ఏర్పాటు చేశామన్నారు. ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనే సీతారాం మాట్లాడుతూ కక్షిదారులు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలుడి అనుమానాస్పద మృతి

పోలీసులు తీసుకెళ్లారని బంధువుల ఆందోళన

తర్వాత ఎవరూ కారణం కాదని వాంగ్మూలం



యశ్వంత్‌కుమార్ మృతదేహం, పక్కన ఫైల్ ఫొటో

ఏలూరు క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పద్నాలుగేళ్ల బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి ప్రభుత్వ హైస్కూలులో అటెండర్‌గా పనిచేస్తున్న బంగారు శివకు భార్య అనిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు కృష్ణ వర్ధన్ ఐటీఐ చదువుతున్నాడు. రెండో కుమారుడు అయిన బంగారు యశ్వంత్‌కుమార్ (14) ఏడవ తరగతి చదివి ఖాళీగా ఏలూరు చేపల తూము సెంటర్‌లో నానమ్మ వద్ద ఉంటున్నాడు. ఈనెల 5న సాయంత్రం తనకు అనారోగ్యంగా ఉందని యశ్వంత్‌కుమార్ సోదరుడు కృష్ణవర్ధన్‌తో చెప్పి బయటకు వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో పెదవేగి మండలం మొండూరు సమీపంలోని పోలవరం కాలువ గట్టు వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండగా అటుగా వెళుతున్న వారు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగపు వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించి మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీకి తరలించారు. యశ్వంత్‌కుమార్ మృతదేహం మార్చురీలో ఉందన్న సమాచారం తెలిసిన కుటుంబ సభ్యులు గురువారం ఉదయం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. సీసీఎస్ పోలీసులు మోటారు సైకిల్ దొంగతనాల కేసులో యశ్వంత్‌కుమార్‌ను తీసుకువెళ్లారని వారే ఏదో చేసి ఉంటారని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించి ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

అతని సోదరుడు కృష్ణవర్ధన్ మాత్రం తన తమ్ముడు యశ్వంత్‌కుమార్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని పెదవేగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం బాలుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు, బంధువులు రాతపూర్వకంగా పోలీసులకు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

కోడ్ ముగిసింది



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలతో నెల రోజులుగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రభుత్వ పథకాలు, నూతనంగా చేపట్టాల్సిన పనులు, సమీక్షలు, గ్రీవెన్ తదితర కార్యక్రమాలు నిలిచిపోయాయి. ప్రజాప్రతినిధులు నోరుతెరిచి అధికారులకు ఆదేశాలు ఇవ్వలేని పరిస్థితులు. ప్రజలకు బహిరంగంగా హామీలు కూడా ఇవ్వలేని నిస్సహాయత. అధికారులది ఇంకో పాత్ర. తమ పరిధిలో ఇంతకుముందున్న పథకాల అమలుకు ఆదేశాలు. కొత్త నిర్ణయాలు తీసుకోవడం మచ్చుకైనా లేదు.. ఎన్నికలు ముగిశాయి.. విజేతలను ప్రకటించారు. ఖాళీ బ్యాలెట్ బాక్స్‌లు గోదాములకు చేరాయి. లెక్కించిన బ్యాలెట్ పత్రాలు ఖజానాలో భద్రపరిచారు. రెండు రోజుల క్రితమే ఎన్నికల కోడ్ ముగిసింది. ఇక ప్రజాప్రతినిధులు, అధికారులకు నిర్ణయాలు, సమీక్షలకు అనుకూలత ఏర్పడింది.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

అధికారుల నిర్ణయాలు, ఆచరణ ఇక వేగవంతం

- తాగునీరు, విద్యుత్, ఉపాధి పనులపై సమీక్షలు
- ప్రజాప్రతినిధులు, అధికారులకు ఒకింత స్వేచ్ఛ
- అభివృద్ధి పనుల టెండర్లకు ఆస్కారం
- అందుబాటులోకి ప్రజా పరిష్కార వేదికలు

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా నెల రోజులకుపైగా ఎక్కడి పనులు అక్కడే. పాత నిర్ణయాలు అమలుకాలేదు, కొత్త నిర్ణయాలకు ఆస్కారమేలేదు. కొన్ని పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేయలేకపోయారు. మరికొన్నింటికి టెండర్లు వేసేందుకు ఆస్కారమే లేకుండా పోయింది. ప్రతీవారం అధికారులు నిర్వహించే ప్రజా పరిష్కార వేదికలు గడిచిన ఆరు వారాలుగా అదృశ్యమయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా జనవరి నాటికే తాగునీరు, విద్యుత్ సరఫరా, ఆధునీకీకరణ పనులకు సంబంధించి టెండర్ల ఖరారు, సాగునీటికి సంబంధించి కీలక నిర్ణయాలతోపాటు ఉపాధి పనులకు ప్రాధాన్యత ఇస్తారు. కాని ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా అధికారులు ఎక్కడికక్కడ కీలక నిర్ణయాలు తీసుకోలేకపోయారు. తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రాంతాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాల్లో వేసవిలో గట్టెక్కే నిమిత్తం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తారు. ఈ తరుణంలో స్థానిక ఎమ్మెల్యేలతోపాటు మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభిప్రాయాలకు అనుగుణంగా సమీక్షలు, వాటిలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందించారు. క్షేత్రస్థాయి చర్యలకు ఎన్నికల కోడ్ ఆటంకంగా మారింది. ఉమ్మడి జిల్లా, మెట్ట ప్రాంతంలోని జలాశయాలు, చెరువుల్లో వేసవి ఆరంభానికి ముందే నీటిమట్టం క్రమేపీ తగ్గుతోంది. ఒకవైపు మండుటెండలు, వడగాడ్పులు ఆరంభమై నీటి వినియోగాన్ని మరింత పెరిగేలా చేశాయి. ఈ క్రమంలోనే ముందస్తు చర్యలన్నీ సక్రమంగా అమలైతే రాబోయే మూడు నెలల్లోనే నీటి ఎద్దడి అధిగమించే అవకాశం ఉండేది. ప్రజాప్రతినిధుల చొరవ, మంత్రుల జోక్యం, స్థానిక నేతల చొరవతో అన్ని గ్రామాలకు తాగునీటి ఎద్దడి లేకుండా కనీస జాగ్రత్తలు పాటించేవారు. కృష్ణ కాలువ నుంచి సక్రమంగా నీరు వస్తేనే ఏలూరులో మూడొంతులు భాగానికి తాగునీరు అందడానికి ఆస్కారం. ఇప్పటిదాకా దీనిపై కీలక సమీక్ష ఏదీ జరగలేదు. గోదావరి కాలువ నుంచి నీటిని రిజర్వాయర్లలోకి నింపాల్సి ఉంది. అదికూడా సాధ్యం కాలేదు. దీనిపై నేరుగా ఇన్‌చార్జి మంత్రి సమీక్షకు దిగి అధికారులకు మార్గనిర్దేశం చేయాల్సి ఉన్నా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. కోడ్ ముగియడంతో మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు అధికారులు చొరవ తీసుకుని నీటి ఎద్దడి నివారణ చర్యలకు ఆస్కారం ఏర్పడింది.

సాగు నీటికి ఇప్పటికే ఆటంకాలు

జిల్లా వ్యాప్తంగా సాగునీటి వనరులు స్వల్పంగానే ఉండడం, వాటి వినియోగంలో ప్రతీ ఏటా ఇబ్బందులు ఎదురవడం పెరుగుతూ వచ్చింది. గోదావరి, కృష్ణ కాలువలకు కొన్ని మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. తూడు తొలగించి సరఫరాకు ఆటంకాలను తప్పించాలి. ఇటువంటి పరిస్థితులన్నీ అధికారికంగా సమీక్షిస్తేనే తప్ప సాధ్యంకాదు. కృష్ణ కాలువ నుంచి వచ్చే నీరంతా పంపుల చెరువుకు చేరడం, అక్కడి నుంచి ఏలూరువాసుల తాగునీటి అవసరాలకు కాస్తోకూస్తో సరిపోయేటట్టుగా ఉండేది. సమాంతరంగా సాగు అవసరాలను తీర్చి రెండో పంటకు గట్టెక్కించేలా మారేది. కాని ఈసారి ఇప్పటిదాకా గోదావరి, కృష్ణకాలువలు రెండింటికీ మెయింటినెన్స్ పూర్తికాలేదు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటేనే తప్ప అధికారులు ముందుకు సాగడం ఎప్పటికీ కష్టమే. ఈసారి ఎన్నికల కోడ్ కాస్తా కీలక సమయంలో వచ్చిపడడంతో అనేక ఆటంకాలు ఇప్పటికీ పొంచే ఉన్నాయి. కాలువల ఆధునికీకరణకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి కాలువలను మరో 20 రోజుల్లో కట్టేసిన వెంటనే ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఎన్నికల కోడ్ కారణంగా నిలిచింది. ప్రస్తుతం కోడ్ ముగిసినా ఇప్పుడు ఈ ప్రక్రియ అంతా పూర్తికావడానికి కొంత సమయం పట్టవచ్చని భావిస్తున్నారు. గోదావరిలో నీటి నిల్వలు సంతృప్తికర స్థాయిలో లేకపోవడంతో సీలేరు నుంచి అదనపు జలాలు విడుదల కావాల్సి ఉంది.

ఉపాధి పనుల నుంచి మరెన్నో..

ఈ వేసవి సీజన్ ఆరంభంలోనే ఉపాధి పనులు చేపట్టి ప్రత్యేక కార్యాచరణ ద్వారా వేలాది మందికి పనులు కల్పించడం ద్వారా ఉపాధి అందించాల్సి ఉంది. కాని ఇప్పుడు ఆ పరిస్థితికి చాలా సమయం తీసుకున్నారు. ఎన్నికల వాతావరణం అన్ని చోట్ల ఉండడంతో ప్రాధాన్యత కలిగిన ఈ వ్యవహారాన్ని ముందస్తుగా సమీక్షించడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులన్నింటినీ ఇప్పుడు అధిగమించి ఒక్క ఉపాధే కాకుండా జల జీవన్‌మిషన్, వేసవిలో ఏర్పడే ఎద్దడి నివారణ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ వంటి అనేక విభాగాలపై ప్రత్యేక సమీక్షలు కొనసాగితే ఒక స్థూల నిర్ణయానికి రావడానికి అవకాశం ఏర్పడుతుంది.

చేపలు పట్టడానికి వెళ్లి..

క్రైమ్ కార్నర్

అన్నదమ్ములు దుర్మరణం



చెరువులో మునిగిన యువకుల ఆచూకీ కోసం గాలిస్తున్న స్థానికులు

లభ్యమైన చంద్రశేఖర్, విజయకుమార్ మృతదేహాలు

- చెరువులో మునిగిన తమ్ముడు
- రక్షించబోయిన అన్న కూడా మృతి
- తుమ్మగూడెంలో విషాదం

చాట్రాయి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మగూడెంలో గురువారం చేపలు పట్టడానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు మొలుగుమాటి చంద్రశేఖర్(30), విజయకుమార్(27) నీటిలో మునిగి మృతి చెందారు. వ్యవసాయ పనులకు వెళ్లివచ్చిన అన్నదములు మధ్యాహ్నం నుంచి జయపురం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పడుతుండగా విజయకుమార్ నీటిలో మునిగి పోతుండడంతో తమ్ముడిని రక్షించడానికి చంద్రశేఖర్ నీటిలో దూకాడు. ఇద్దరు మునిగిపోతుండటంతో అక్కడే చేపలు పడుతున్న కొంతమంది రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి మృతిదేహాలను వెలికితీయించి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అన్నదమ్ములు మృతి చెందటంతో తుమ్మగూడెం శివారు బిల్డింగ్‌గూడెంలో విషాదం నెలకుంది. అన్నదమ్ముల మృతదేహాలపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. మృతులు చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, విజయకుమార్‌కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. సర్పంచ్ మారెమ్మ, స్థానిక నాయకులు మందలపు రాజారావు, మాదల నరసింహారావు మృతుల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

వివాహమైన నెల రోజులకే..

విద్యుదాఘాతంతో షిఫ్ట్ ఆపరేటర్ మృతి



ట్రాన్స్‌ఫార్మర్‌పై వేలాడుతున్న మృతదేహం (ఇన్‌సెట్) గండిబోయిన రాజు(ఫైల్)

కామవరపుకోట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పామాయిల్ తోటలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పనులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్ విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. తడికలపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కళ్ళచెరువు పంచాయతీ పాతగండిగూడెం గ్రామానికి చెందిన గండిబోయిన రాజు (29) విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. గురువారం ఉదయం ఉన్నతాధికారులకు తెలియచేసి విద్యుత్ సరఫరా నిలిపి పనులు చేస్తున్నాడు. అదే సమయంలో ఆకస్మికంగా విద్యుత్ సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తడికలపూడి పోలీసులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రాజుకు అదే గ్రామానికి చెందిన స్వాతితో గత నెల 1న వివాహమైంది. ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. వివాహమైన నెల రోజులకే యువకుడు మృత్యువాత పడడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా షిఫ్ట్ ఆపరేటర్ దుర్మరణం చెందాడని, ఆ కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం అందజేయాలని, ఆ కుటుంబంలోని వారికి ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఇంటి పని చేస్తుండగా..

భీమవరం క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఇంటి పని చేస్తుండగా ఒక తాపీ వర్కర్ విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ ఎస్ఐ రెహ్మాన్ తెలిపిన వివరాల ప్రకారం భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన మహంతి గోవిందరావు (37) గొల్లవానితిప్ప రోడ్డులో తాపీ పని నిమిత్తం బుధవారం వెళ్లాడు. అక్కడ డ్రెయినేజీపై రాళ్లు పరుస్తూ ఉండగా అతనికి కరెంట్ తీగ తగిలి షాక్‌కు గురయ్యాడు. వెంటనే అంబులెన్స్‌లో భీమవరం ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గోవిందరావు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. గోవిందరావు భార్య ఇందువదన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రెహ్మాన్ తెలిపారు.



ప్రత్తిపాడు 3ఎఫ్ ఇండస్ట్రీస్‌లో

ఐటీ సోదాలు

పెంటపాడు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు 3ఎఫ్ ఇండస్ట్రీస్ కర్మాగారంలో గురువారం ఐటీ సోదాలు జరిగాయి. విజయవాడ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బృందం సోదాలు నిర్వహించింది. మధ్యాహ్నం ప్రారంభమైన సోదాలు రాత్రి వరకు కొనసాగుతునే ఉన్నాయి. బయటి నుంచి ఎవరినీ లోపలికి అనుమతించలేదు. సోదాలు కొనసాగిన సమయంలో ఎవరూ లోపలికి వెళ్లకుండా గేట్లు మూసివేయించారు. సోదాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

లారీ ఢీకొని ఒకరి మృతి



సంఘటనా స్థలిని పరిశీలిస్తున్న ఎస్ఐ నాగరాజు (ఇన్‌సెట్) మరియదాసు మృతదేహం

ఆకివీడు రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): దుంపగడపలోని శ్రీచైతన్య స్కూల్ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం జరిగిన ప్రమాదంలో మద్దా మరియదాసు (38) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆకివీడు ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు మేరకు ఏలూరు జిల్లా కైకలూరు మండలం పెదకొట్టాడకు చెందిన మద్దా మరియదాసు (38) ఫిష్ ప్యాకింగ్ పనులు చేస్తుంటాడు. అతడికి భార్య ముగ్గురు కుమారులున్నారు. గురువారం తన తోడల్లుడు కుమారుడు దిన కార్యక్రమానికి అత్తిలి మండలం కొమ్మర గ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్లాడు. తిరిగి ఇంటికి వెళుతుండగా కైకలూరు నుంచి ఆకివీడు వైపు వస్తున్న లారీ ఢీ కొంది. ఈ ప్రమాదంలో మరియదాసు అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లింది. ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని ఒకరు..

ఏలూరు క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టీ.నరసాపురం మండలం కొల్లివారిగూడెంనకు చెందిన నందమూరి గంగాధరరావు (44) బుధవారం రాత్రి ఏలూరు కొత్త బస్టాండ్ వెనుక రైలు పట్టాలు దాటుతున్నాడు. అదే సమయంలో రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఏలూరు రైల్వే ఎస్ఐ పీ.సైమన్‌కు సమాచారం అందడంతో తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.



విరిగిన వేండ్ర రైల్వే గేట్

వేండ్ర రైల్వే గేటును ఢీకొట్టిన స్కూల్ బస్సు

పాలకోడేరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): వేండ్ర రైల్వే గేటును గురువారం సాయంత్రం ఒక స్కూల్ బస్సు ఢీకొట్టడంతో రైల్వే గేటు విరిగిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రైవేట్ స్కూల్ బస్సు రైల్వే గేటును ఢీకొట్టడంతో గేటు సగభాగం ట్రాక్‌పై పడింది. అదే సమయంలో కాకినాడ వైపు నుంచి భీమవరం వస్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్ మరో ట్రాక్ నుంచి వెళ్లిపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. స్థానికులు రైల్వే గేటుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో స్కూల్ బస్సు కూడా వేండ్ర వైపు పిల్లలను దింపేందుకు వెళ్లిపోయింది. దీనిపై రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న స్కూల్ బస్

ఇద్దరికి గాయాలు

జీలుగుమిల్లి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): లక్ష్మీపురం వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. జంగారెడ్డిగూడెంకు చెందిన ప్రైవేటు పాఠశాల బస్సు గురువారం మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో ఐఎస్.జగన్నాధపురం నుంచి కూలి పనులకు వెళుతున్న గౌతు సత్యనారాయణ, మనెల్లి ముక్కయ్య తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులు వివరాలు సేకరించారు.

తాడేపల్లిగూడెంలో

ఏటీఎం చోరీకి విఫలయత్నం

తాడేపల్లిగూడెం రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏలూరు రోడ్డులో ఏటీఎం చోరికి దుండగులు బుధవారం రాత్రి విఫలయత్నం చేశారు. సీసీ కెమేరాలు ధ్వంసం చేసి గునపంతో ఏటీఎం పగలకొట్టేందుకు ప్రయత్నం చేశారు. ఏటీఎం లాకర్ తెరుచుకోకపోవడంతో గునపం అక్కడే వదిలేసి దుండగులు పరారయ్యారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదుతో పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం డాగ్ స్క్వాడ్‌తో గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

కల్వర్టు పైనుంచి పడి ఒకరి మృతి

లింగపాలెం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కల్వర్టు పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన లింగపాలెం మండలంలో చోటుచేసుకుంది. ధర్మాజీగూడెం ఎస్ఐ కే వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం కె.గోకవరం గ్రామానికి చెందిన మరిడి వెంకటేశు(50) ఈ నెల 3న పొగాకు కోత పనికి వెళ్లాడు. నీరసంగా ఉందని రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టు పై కూర్చున్నాడు. అదే సమయంలో కళ్లు తిరిగి కాలువలో పడిపోయాడు. గాయపడిన అతడిని కుమారుడు ఏలూరు ఆసుపత్రికి తీసుకు వెళ్లాడు. అక్కడి నుంచి విజయవాడ తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.వెంకన్న తెలిపారు.

ఆంగ్లభాషా సామర్థ్యాల పెంపుపై అవగాహన

ఏలూరు అర్బన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : పోటీ పరీక్షల్లో ఇంగ్లీషు భాషా సామర్థ్యాలు, సాంకేతికత అనే అంశంపై గురువారం స్థానిక సెయింట్ థెరిస్సా మహిళా కళాశాలలో డిగ్రీ ప్రథమసంవత్సరం విద్యార్థినులకు ఒకరోజు వర్క్‌షాపు జరిగింది. రిసోర్స్‌పర్సన్ తంబి బాబు మాట్లాడుతూ ఆంగ్లంపై పట్టుసాధించడానికి లెటర్ రైటింగ్, ఇ-మెయిల్, సభా కార్యక్రమాలు, చర్చనీయాంశాలు, మెమోలు తదితర ఆఫీసు కార్యకలాపాలను ఇంటర్నెట్‌లో నిర్వహించడంపై శిక్షణనిచ్చారు. ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ వైస్‌ప్రిన్సిపాల్ మరియా పాల్గొన్నారు.

'ఇగ్నో' ప్రవేశాలకు తుదిగడువు 15

ఏలూరు అర్బన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో వివిధ దూరవిద్య, ఆన్‌లైన్ కోర్సుల్లో 2025 జనవరి బ్యాచ్ అడ్మిషన్లకు దరఖాస్తు గడువు ఈ నెల 15వ తేదీతో ముగుస్తుందని సీఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు, ఇగ్నో స్టడీసెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇగ్నో వెబ్‌సైట్‌లో అడ్మిషన్ల లింకుద్వారా అన్ని సర్టిఫికెట్, డిప్లొమో, పీజీ డిప్లొమో, డిగ్రీ, పీజీ కోర్సుల్లో నిర్ణీత ఫీజులు చెల్లించి పొందవచ్చని వివరించారు.

నేటి నుంచి ఆశ్రంలో లైవ్ సర్జరీ వర్క్‌షాప్

ఏలూరు టూటౌన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఆశ్రం మెడికల్ కళాశాలలో శుక్రవారం నుంచి 9వ తేదీ వరకు లైవ్‌సర్జరీ వర్క్‌షాపులు నిర్వహించనున్నట్టు సీఈవో డాక్టర్ హను మంతరావు తెలిపారు. వర్ధమాన వైద్య విద్యార్థులకు ఎండోస్కోపిక్ సైనస్ సర్జరి, లైవ్ సర్జికల్ హ్యాండ్స్ ఆన్ వర్క్‌లో అవగాహన కల్పించేందుకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ నుంచి 100 మంది డాక్టర్లు పాల్గొంటారని అన్నారు. ఆధునిక పద్ధతుల్లో లైవ్‌సర్జరీలను వర్ధమాన వైద్యవిద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపిస్తారని అన్నారు. ముఖ్య అతిధులుగా ఆశ్రం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ పకీర్‌దాస్, డాక్టర్ మేధనాధ్, డాక్టర్ దీపక్‌లు పాల్గొంటారని అన్నారు.

రుణాల రికవరీ, బ్యాంకు వ్యాపారంపై దృష్టి : డీసీసీబీ

ఏలూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వ్యాపారం మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రుణాల రికవరీకి అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు డీసీసీబీ నూతన సీఈవోగా నియమితులైన పి.సింహాచలం అన్నారు. ఇటీవల ఆయన బాధ్యతలు స్వీకరించగా, గురువారం బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు ఆప్కాబ్ ప్రధాన కార్యాలయంలో డీజీఎంగా పనిచేస్తున్న తిలక్ నారా ఇక్కడ సీఈవోగా వ్యవహరించారు. ఈయన స్థానంలో నియమితులైన సింహాచలం మూడేళ్ల పాటు సీఈవోగా ఉంటారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా(విశాఖపట్నం) డీజీఎంగా రిటైరైన ఈయన్ని సీఈవోగా ఆప్కాబ్ నియమించింది. సింహాచలం మాట్లాడుతూ రికవరీలు పెంచి, బ్యాంకు మూలధనం వృద్ధి చెందించి, అటు తర్వాత నష్టాలను అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని వివరించారు.

దళిత యువకుడి మృతిపై విచారణ జరిపించాలి

బుట్టాయగూడెం, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : ఏలూరు నగరం తంగెళ్లమూడికి చెందిన దళిత యువకుడు బంగారు యశ్వంత్ మృతిపై సమగ్ర విచరణ జరిపించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించాడనే నేపంతో మూడ్రోజుల క్రితం యశ్వంత్‌ను సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారని తెలిపారు. లాకప్‌లో ఉంచి లాఠీతో కొట్టిన దెబ్బలకే యువకుడు చనిపోయాడని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించకుంటే దళిత, ప్రజా సంఘాలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సొసైటీలో నిబంధనల అతిక్రమణపై ఫిర్యాదు

భీమడోలు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా గుండుగొలను విశాల సహకార పరపతి సంఘానికి ఇన్‌చార్జి కార్యదర్శి ఎన్.వి.మోహనరావును నియమించడంపై గుండుగొలను మాజీ సొసైటీ ఎక్స్ ఛైర్‌పర్సన్ వగ్వాల విజయ వెంకట భాస్కర్ జిల్లా సహకార సంఘానికి ఫిర్యాదు చేశారు. గుండుగొలను విశాల సహకార సంఘంలో 2023లో చేసిన తీర్మానాల అవకతవకలపై కోర్టును ఆశ్రయించగా వాటిని కోర్టు రద్దు చేసింది. హైకోర్టు ఆర్డర్ అమలులో ఉండగా మోహనరావు నియామకం సరికాదని జిల్లా విశాల సహకార సంఘం అధికారులకు భాస్కర్ ఫిర్యాదు చేశారు. నగదు దుర్వినియోగం ఆరోపణలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

ఏలూరు కార్పొరేషన్/చింతలపూడి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం కావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోరుమామిళ్ళ సుబ్బారాయుడు పిలుపునిచ్చారు. గురువారం ఏలూరు ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. చింతలపూడి నగర పంచాయతీ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో చర్చకు రాకుండా చేశారన్నారు. మునిసిపల్ ప్రాంతాల్లో సిబ్బంది పెరిగిన కారణంగా పారిశుధ్య కార్మికులపై పనిభారం పెరిగిందని, పెరిగిన జనాభా ప్రాతిపదికన సిబ్బందిని పెంచాలని కోరారు.

విదుల కుమారికి సర్వోదయ సేవా స్ఫూర్తి పురస్కారం

ఏలూరు అర్బన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లాకు చెందిన దివంగత చర్ల విదుల కుమారికి 'సర్వోదయ సేవా స్ఫూర్తి' పురస్కారాన్ని ప్రకటిస్తున్నట్టు రాష్ట్ర సర్వోదయ కార్యదర్శి జి.వి.ఎస్.డి.ప్రసాద్ తెలిపారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చర్ల గణపతిశాస్త్రి కుమార్తె విదుల కుమారి కస్తూరిబా మహిళా సమాజంపేరుతో 60 సంవత్సరాలుగా అభాగ్యులకు, వికలాంగులకు ఉభయ గోదావరి జిల్లాల్లో ఆశ్రమాలు ఏర్పాటు చేసి, ముఖ్యంగా ఒంటరి మహిళలకు సేవలందించారని వివరించారు. విదుల కుమారి మరణించిన కారణంగా ఆమె సోదరి మృదుల కుమారికి మల్లవరం గాంధీ ఆశ్రమంలో అవార్డును అందజేస్తామని తెలిపారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ద్వారకాతిరుమల, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : ఆర్థిక వనరులను వినియోగించుకుని మహిళలు ఆర్థిక స్వావలంబన పొందుతూ కుటుంబ పోషణలో భాగస్వాములు కావాలని ప్రకృతి వ్యవసాయ వనరుల శిక్షణ కేంద్ర ట్రైనర్ గోపాలకృష్ణ మూర్తి కోరారు. మండలంలోని గుండుగొలనుకుంట అంగన్వాడీ కేంద్రంలో మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ మహిళలు నచ్చిన రంగంలో ప్రతిభ చూపించాలని అన్నారు. అనంతరం పలు అంశాల్లో మహిళలకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ పి.లక్ష్మీసుజన, బ్యాంక్ అధికారి జయచంద్ర, ఎంఎల్‌హెచ్‌పీ సజ్జన్, పదం కృష్ణ, అంగన్వాడీ టీచర్లు పుణ్యవతి, మహాలక్ష్మి, కృష్ణవేణి, సరిత పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిర్బంధం అప్రజాస్వామికం : సీపీఎం

పోలవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమని సీపీఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమానికి విజయవాడ వెళ్లకుండా పోలీసులు నిర్బంధించడం సరికాదన్నారు. సీఐటీయూ జిల్లా నాయకురాలు కుసుమ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షులు పి.వెంకటలక్ష్మి, కార్యదర్శి బి.నాగలక్ష్మి, జయలక్ష్మి, శ్యామలత, చెల్లారత్నం, వీరమణి, దుర్గా, సునీతా, విజయకుమారి, గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తామా బాలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సముద్రాల సాయికృష్ణ పాల్గొన్నారు.

షిర్డీసాయి మందిరంలో సాయినామ సంకీర్తన

ఏలూరు కార్పొరేషన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : ఫాల్గుణ మాసంలోని తొలి గురువారం కావడంతో ఆదివారపు పేటలోని శ్రీ షిరిడీ సాయి ప్రేమ మందిర్ వద్ద బాబాను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. సాయినామ సంకీర్తనలను ఆలపించారు. సాయంత్రం వేళల్లో జరిగిన పల్లకీ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయినామ సంకీర్తనలు ఆలపించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ధర్మకర్త ఇసుకపల్లి తాతారావు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా నగరంలోని పలు డివిజన్లలోని షిర్డీ సాయి మందిరాల వద్ద ఫాల్గుణ తొలి గురువారం పూజలతో భక్తులు ఆరాధించారు.

నేడు ఏలూరులో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు ఒకటవ పట్టణ వెంకన్న చెరువు సబ్‌స్టేషన్ పరిధిలో సీబీఎస్ ఫీడర్ విద్యుత్‌లైన్ మరమ్మతులు నిమిత్తం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఆశాఖ ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. జ్వాలా పహరేశ్వరస్వామికాలనీ, పెద్ద దేవుడు గుడి, చోడే వెంకటరత్నం వీధి, దక్షిణపు వీధి, కోణంగి రోడ్డు, మార్కెండేయ స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మరో సులభ్ కాంప్లెక్స్ నిర్మించొద్దంటూ కలెక్టర్‌కు వినతి

ఏలూరుటూటౌన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : గజ్జెలవారి చెరువు సమీపంలో కూరగాయల మార్కెట్ వద్ద నిర్మించతలపెట్టిన సులభ్‌కాంప్లెక్స్ వేరే చోటకు తరలించాలని స్థానికుడు నేతల రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి వినతిపత్రం సమర్పించారు. సీపంలో ఒక సులబ్‌కాంప్లెక్స్ ఉందని మరొకటి అవసరం లేదన్నారు.ఈ స్థలం అందరికీ ఉపయోగపడేలా ఉంచాలన్నారు.

అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు



యంత్రాల సాయంతో గ్రావెల్ తవ్వుతున్న దృశ్యం

ద్వారకాతిరుమల, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అక్రమ గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారుల స్పందించడం లేదు. మండలంలోని జి.కొత్తపల్లిలో ఈ తరహా తవ్వకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఎలాంటి అనుమతులూ లేకుండా అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో తమ రాజకీయ పలుకుబడితో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. కామవరపుకోట పరిసరాల్లో లేఅవుట్ల కోసం ఈ గ్రావెల్‌ను ఒక్కో టిప్పర్ రూ.5 వేల వరకూ అమ్ముకుంటున్నట్లు చెబుతున్నారు. గత కొద్దిరోజులుగా అడ్డగోలుగా తవ్వకాలు జరిపి దండుకోవడం పరిపాటిగా మారింది.ఫిర్యాదులు అందినా అధికారులు వచ్చే లోపే అక్రమార్కులు జారుకుంటున్నారు. ఇదంతా తెలిసే జరుగుతుందా లేక నిజంగానే ఇలానే జరుగుతుందా అన్న సందేహాలు స్థానికుల్లో ఉన్నాయి. దీనిపై తహసీల్దారు జెవి సుబ్బారావు వివరణ ఇస్తూ తగు చర్యలు చేపడతామని అన్నారు.

ప్రతి ఒక్కరూ ఓ మొక్క నాటాలి

పిలుపునిచ్చిన కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ గురువారం ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆడపిల్లలు కలిగిన మహిళా అధికారుల చేత మొక్కలు నాటించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పెనుమాల శారద, పౌరసరఫరాల శాఖ డీఎం వీ శ్రీలక్ష్మి, డీఈవో వెంకట లక్ష్మమ్మ, డీఎంహెచ్‌వో ఆర్.మాలిని, డీసీపీవో సూర్యచక్రవేణి, డ్వామా ఏపీడీ శ్రీదేవి, ఐసీడీఎస్ ఈవో మల్లిక, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కృపావరం, మత్స్యశాఖ జేడీ నాగలింగా చార్యులు పాల్గొన్నారు.

సారా నిర్మూలనపై పోస్టర్ల ఆవిష్కరణ..

సారాను పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించనుందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. కలెక్టరేట్‌లో సారా నిర్మూలనపై రూపొందించిన నవోదయం 2.0 పోస్టర్లను కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. సారా రహిత రాష్ట్రంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆ పనులను మానుకోవాలని సూచించారు. అర్హులైన వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించేందుకు గొర్రెలు, ఆవులు, మేకలు యూనిట్లతో పాటు, వివిధ దుకాణాల ఏర్పాటుతో ఆదుకునే చర్యలు ఉంటాయన్నారు. ఎక్కడైనా సారా నిల్వ చేసినా, విక్రయించినా 14405 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత, ఏలూరు సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్యలు పాల్గొన్నారు.



మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ఉత్సాహంగా మహిళా ఉద్యోగుల ఆటల పోటీలు

ఏలూరు రూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధుల్లోని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని, ఐసీడీఎస్ పి.డి. పి.శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో మహిళా ఉద్యోగులకు స్పోర్ట్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు మార్చ్‌ఫాస్ట్, గౌరవ వందన స్వీకారం అనంతరం రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధులను పక్కన పెట్టి క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం కార్యాలయాల్లోని విధులు, కుటుంబ బాధ్యతలతో మహిళలు ఒత్తిడికి గురవుతూ ఉంటారన్నారు.మానసిక ఒత్తిడిని అధికమించేందుకు క్రీడాపోటీలు దోహదపడతాయన్నారు. నీటి పారుదల శాఖ ఇంజనీర్ దేవప్రకాష్, ఆర్.ఎస్ హరినాథ్, నెరుసు రామారావు తదితరులు మాట్లాడారు. గెలుపొందిన వారికి శుక్రవారం ప్రశంసా పత్రాలు, బహుమతులు, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో కె.నాగమణి, జి.వెంకటలక్ష్మి, ఎన్జీవో అసోసియేషన్ నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న శారద

చలివేంద్రం ప్రారంభం

ఉంగుటూరు, మార్చి6(ఆంధ్రజ్యోతి) : వేసవి దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతగానో దోహదం చేస్తాయని నారాయణపురం సర్పంచి దిడ్ల అలకనంద అన్నారు. గురువారం నారాయణపురంలో శ్రీవినాయక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వేసవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సర్పంచి దిడ్ల అలకనంద, 8వ వార్డు సభ్యుడు, మాజీ ఉప సర్పంచి అడపా శ్రీనివాస్‌లు ప్రారంభించారు. తొలి రోజున పాదచారులకు మజ్జిగను పంపిణీ చేశారు.

సంత నిర్వహణకు వేలం

జంగారెడ్డిగూడెం(ఏలూరు), మార్చి 6(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో వారపు సంత, డైలీ మార్కెట్, కబేళా నిర్వహణకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో వేలం నిర్వహించారు. ఈ వేలంలో గంటా వెంకట సూర్యనారాయణ వారపు సంత, డైలీ మార్కెట్‌కు రూ.33.12 లక్షలకు దక్కించుకున్నారు. ఈ మొత్తంతో పాటు 18 శాతం జీఎస్టీ, మార్కెట్ క్లీనింగ్ నిమిత్తం మరో పదిలక్షలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్.హెచ్.ప్రసాద్ కబేళాను రూ.1.75 లక్షలకు వేలంలో దక్కించుకోగా ఏప్రిల్ ఒకటి నుంచి నూతన కాంట్రాక్టు అమల్లోకి వస్తుందని మున్సిపల్ కమీషనర్ కెవి.రమణ తెలిపారు.

ఆలయ వార్షికోత్సవం ప్రారంభం

జీలుగుమిల్లి, మార్చి, 6: (ఆంధ్రజ్యోతి) : గ్రామ ఇలవేల్పు జగదాంబ అమ్మవారి 68వ వార్షికోత్సవాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఆలయ కమిటీ, కూటమి నాయకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం శాస్త్రోక్తంగా కలశ పూజలు, సహస్ర నామార్చనలు వేద మంత్రాల నడుమ జరిగాయి. ఈ వేడుకల్లో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ఆలయ ఛైర్మన్ చిర్రి వెంకటేశ్వర రావు, జనసేన, తెలుగు దేశం పార్టీల మండలాధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, బీజేపీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, కె.ఎల్.ప్రసాద్, తదితరులు ఉన్నారు.

8న సెలవుపై సందిగ్ధత

ఏలూరు అర్బన్, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయినులకు ఏటా ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక సెలవు వినియోగంపై ఉపాధ్యాయవర్గాల్లో ఒకింత అయోమయం, అసంతృప్తి నెలకొంది. ఈ విద్యా సంవత్సరంలో 220 పని దినాలకంటే తక్కువ ఉన్న పాఠశాలలన్నీ ఈ నెల 8న విధిగా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ పోలింగ్ రోజున పాఠశాలలకు సెలవు ఇచ్చిన నేపథ్యంలో మహిళా దినోత్సవమైనా, రెండో శనివారం అయినా పని చేయాలని సూచించారు. ఉన్నతాధికారులు ఇప్పటికే జారీచేసిన ఉత్తర్వులు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. మొత్తం వర్కింగ్ టీచర్లలో 50శాతానికి మించి సెలవు మంజూరు చేయరాదని ఉత్తర్వులిచ్చారు. ఇదే విషయమై పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.అంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సెలవు మంజూరు చేయడం ప్రభుత్వ పరిధిలోని అంశమన్నారు. మహిళా దినోత్సవం ప్రత్యేక సెలవును రద్దు చేయడం సరికాదని, 50శాతం పరిమితితో ముడిపెట్టకుండా ప్రత్యేక సెలవును ఇవ్వాలని డీఈవో వెంకటలక్ష్మమ్మను అభ్యర్థించారు. అయితే ఆమె నుంచి ఎటువంటి హామీ రాలేదన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోండి

బుట్టాయగూడెం, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : కెఆర్ పురం ఐటీడీఏ పరిధిలోని రాజానగరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, వర్కర్లను కులం పేరుతో దూషించిన ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలంటూ గురువారం ఆదివాసీ టీచర్స్ జేఏసీ, ఆదివాసీ కొండరెడ్ల సంఘం నాయకులు పీవో కె.రాములు నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కొండరెడ్ల సంఘం రాష్ట్ర నాయకుడు నడపాల సోమరాజు మాట్లాడుతూ విద్యాలయాల్లో వివక్షత చూపడం బాధకరమన్నారు. ఆమెపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు మొడియం గంగరాజు, చిర్రి దేవరాజు, సోదెం రాజు, కంగాల వెంకటేశ్వరరావు ఉన్నారు.

జగన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ద్వారకాతిరుమల, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వాఖ్యలు చేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ మండల నాయకులు గురువారం ద్వారకాతిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పవన్‌ను విమర్శించే స్థాయి జగన్‌కు లేదని అన్నారు. మరోసారి పవన్ జోలికొస్తే జనసేన శేణులు సహించబోరంటూ హెచ్చరించారు. అనంతం ఎస్ఐ టి.సుధీర్‌కు ఫిర్యాదు చేశారు.



ఎస్.ఐకి ఫిర్యాదు చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

అభివృద్ధిని చూసి ఓర్వలేక..

భీమడోలు : కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక మాజీ సీఎం జగన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారని జనసేన పార్టీ భీమడోలు మండల పార్టీ అధ్యక్షులు ప్రత్తి మదన్ అన్నారు. గురువారం భీమడోలు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మదన్ మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సునీల్, బద్రి వెంకటేశ్వరరావు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం సభను జయప్రదం చేయండి

కొయ్యలగూడెం, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : పదేళ్ల పాటు అధికారం లేకపోయినా ప్రజా క్షేత్రంలో ఉంటూ కూటమి ప్రభుత్వం గెలుపుకు అలుపెరుగని పోరాట వీరుడు జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని విజయవాడ ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పల నాయుడు అన్నారు.గురువారం కరాటం వై.జంక్షన్ సమీపంలోని దండమూడి రామలక్ష్మి కళ్యాణ మండపంలో పోలవరం, చింతలపూడి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జనసేన శ్రేణులంతా భారీగా తరలిరావాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, విజయవాడ ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి మేకా ఈశ్వరయ్య,క్రౌడ్ కమిటీ మేనేజ్‌మెంట్ సభ్యుడు సిహెచ్.సుబ్రహ్మణ్యం,ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలరాజు

పాకలగూడెంలో పామాయిల్ తోట దగ్ధం

జీలుగుమిల్లి, మార్చి, 6(ఆంధ్రజ్యోతి) : పాకలగూడెం సమీపంలో అటవీ ప్రాంతానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో దగ్గరలో ఉన్న పామాయిల్ తోటకు ఆ మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న ఎస్సై పి.నవీన్ కుమార్ స్థానికులతో కలిసి మంటలు అదుపు చేశారు. చెట్లు కాలిపోవడంతో రైతు ఎస్.ముత్యాలరావు వాపోయాడు.



రూ.40 వేల విలువైన మైక్ సెట్ బహూకరిస్తున్న దాతలు

పాఠశాలలకు మైక్‌సెట్ల బహూకరణ

దెందులూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : దెందులూరు శ్రీగారపాటి హైమావతి ఉన్నత పాఠశాలలో 1985-86 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.40వేల విలువైన మైక్ సెట్ అందజేశారు. హైస్కూల్ హెచ్‌ఎం జీమల్లిఖార్జునరావు, గ్రంథపాలకుడు గుళ్లపూడి వెంకటేశ్వరరావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.శేఖర్, యేసుపాదం, వెంకటేశ్వరరావు, సత్యవతి, పి.రాజేశ్వరి, రేక్కం జయరత్నకుమారి, సత్యవతి, రాజేశ్వరి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఛానమిల్లి ఉన్నత పాఠశాలకు..

నిడమర్రు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : ఛానమిల్లి ఉన్నత పాఠశాలకు 2010 -11లో టెన్త్ పూరి చేసిన పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టమ్ బహూకరించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్రంశెట్టి శేషగిరి రావుకు రామాయణం అనిల్, దుంగల అనిల్ కుమార్, తమరాన సాయి, నాయుడు నాగేంద్రలు కలసి సుమారు 15 వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టమ్‌ను ప్రధానోపాధ్యాయుల శేషగిరిరావుకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బీఆర్‌వీ ప్రసాద్, దంజు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

విద్యార్థులకు ఓపెన్ హౌస్ అవగాహన

కుక్కునూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : కుక్కునూరు ఆశ్రం పాఠశాల విద్యార్థులకు గురువారం కుక్కునూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్‌హౌస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. 100, 112 కాల్ ఉపయోగాలు విద్యార్థులకు వివరించారు. ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన ఈ నెంబర్‌కు కాల్ చేసి వెంటనే పోలీస్ ద్వారా సెక్యూరిటీ పొందవచ్చన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు వివరాలు, రిసెప్షన్ కౌంటర్, వైర్‌లెస్ సెట్ వాడే విధానం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వరరావు, మహిళా కానిస్టేబుల్ సునీత, సిబ్బంది రామకృష్ణ, దుర్గారావు, శేఖర్ పాల్గొన్నారు.



నూతన సర్వీసును ప్రారంభిస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమలకు కొత్త ఆర్టీసీ సర్వీసు

ఏలూరు క్రైం, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : తాను పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రయాణికులకు అనుకూలంగా కొత్త సర్వీసులను ప్రారంభిస్తున్నామని విజయవాడ జోనల్ ఆర్టీసీ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి ప్రయాణికుల కోరికపై ఏలూరు నుంచి వెంకట కృష్ణాపురం మీదుగా ద్వారకాతిరుమల కొండపైకి బస్సు సర్వీసును ఏర్పాటు చేయగా దానిని గురువారం ఉదయం ఏలూరు బస్టాండ్‌లో ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సర్వీసులు నడుపుతామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ ఆర్టీసీలో కొత్త లగ్జరీ బస్సులను తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బి.వాణి, ఏఎంటి జి.మురళీ, ఎంఎఫ్ ఐ.ప్రేమ్ కుమార్, బస్టాండ్ ఇన్‌ఛార్జి కుమారి, పీఆర్వో నరసింహం, కార్మిక సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ఏలూరు అర్బన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా గురువారం జరిగిన ప్రథమ సంవత్సరం గణితం, వృక్షశాస్త్రం, పౌరశాస్త్రం పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 19,400 మంది విద్యార్థులకు గానూ 18,195 మంది హాజరయ్యారని ఆర్‌ఐవో కె.యోహాన్ తెలిపారు. జనరల్ విభాగంలో 16,839 మందికి 16,040 మంది, ఒకేషనల్ విభాగంలో 2561 మందికి 2155మంది హాజరయ్యారన్నారు.

నేటి నుంచి స్పాట్ వాల్యుయేషన్

శుక్రవారం నుంచి జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ఆర్‌ఐవో తెలిపారు. తొలుత సంస్కృతం సబ్జెక్టు పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనను ప్రారంభిస్తామన్నారు. ఏలూరు కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించే స్పాట్ వాల్యుయేషన్ క్యాంపునకు నియమితులైన ఎగ్జామినర్లు శుక్రవారం ఉదయం 11.30 గంటలకు రిపోర్టు చేయాలని ఆదేశించారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి

టి.నరసాపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు బి.ఎస్.సాగర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మధ్యాహ్నపు వారిగూడెం, కేతవరం, ఏపీగుంట పంచాయతీల్లో పేదలు ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా ఎటువంటి ధృవీకరణ పత్రాలు లేవని అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సాగు పత్రాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

సమ్మె ఒప్పందాలు నెరవేర్చాలి

కుక్కునూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మెనాటి ఒప్పందాలు అమలు చేయాలని గురువారం సిబ్బంది మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆందోళన నిర్వహించారు. హెచ్.ఆర్. పాలసీ మినిమం టైమ్ స్కేల్, సమ్మె కాలపు ఒప్పందాలు, గ్రాట్యుటీ, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది పోతురాజు, లావణ్య, సుశీల, సునీత పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కుక్కునూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) :అంగన్వాడీల వేతనాలు పెంపు, గ్రాట్యుటీ అమలు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ఈ నెల 10న విజయవాడలో జరిగే మహాధర్నాకు అంగన్వాడీలు తరలి రావాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు కారం ధారయ్య పిలుపునిచ్చారు. గురువారం అంగన్వాడీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలు పెంచుతామని మాయమాటలతో మోసం చేసిందని విమర్శించారు.అంగన్వాడీల కనీసవేతనం రూ.26 వేలు ఇచ్చి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య, అంగన్వాడీలు వెంకటేశ్వరి, రమాదేవి, కుంజా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలు రాణించాలి

కుక్కునూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీ మహిళా సామాఖ్య జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామలా అన్నారు. గురువారం కుక్కునూరులో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాల్లో మహిళాలు అభివృద్ధి చెందాలన్నారు. భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని కానీ అమలు కావడంలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కొన్నే లక్ష్మయ్య, సరస, సుజాత, ఈశ్వరమ్మ, బేబి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

దంత పరీక్షలు చేయించుకోండి

దెందులూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి) : దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యురాలు డాక్టర్ వి.అరవింద దంతాల సంరక్షణపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అరవింద మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు సాఫ్ట్ బ్రెష్‌తో పళ్లు తోముకోవాలన్నారు. దంతాలు పటిష్టంగా ఉండేందుకు పచ్చి కూరగాయలు, గుడ్లు, తృణధాన్యాలు, మాంసకృతులు తీసు కోవాలన్నారు. 40 సంవత్సరాల వయస్సు దాటిన తరువాత ప్రతి ఆరు నెల లకు ఒకసారి తప్పనిసరిగా దంత పరీక్షలు చేయించుకోవాలన్నారు.



పాడైన బోరు

దాతలుంటే స్పందించండి

జంగారెడ్డిగూడెం(ఏలూరు), మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : జంగారెడ్డిగూడెం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బాలికలు ఉపయోగించుకునే మంచినీటి బోరు పాడైంది. గత పదిహేనేళ్ల క్రితం పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో బోరు, మోటారు ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా ఆ బోరు నుంచి నీరు రావడం లేదు. నీరందక పోవడంతో పాటు ఉన్న మోటారు సైతం పాడవడంతో నీటికి ఇబ్బందులు తలెత్తినట్టు పాఠశాల హెచ్‌ఎం కె.ఎస్.వి.లోవకుమారి తెలిపారు. విద్యార్థులు ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం బాలురకు ఉపయోగించే మంచి నీటి ట్యాంకుతో పాటు మరో ఐదు మున్సిపాలిటీ కుళాయిలు అందుబాటులో ఉన్నాయని హెచ్‌ఎం తెలిపారు. అంతే కాకుండా ప్రతి రోజు మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణ సహకారంతో మంచి నీటి ట్యాంకును అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. విద్యార్థినుల కోసం బోరు ఏర్పాటుకు దాతలు సహకరించాలని హెచ్‌ఎం లోవ కుమారి కోరారు.



నూజివీడు మంచినీటి సరఫరా పథకం పంప్ హౌస్

రోజు విడిచి రోజు నీటి సరఫరా

నూజివీడు టౌన్ (ఆంధ్రజ్యోతి): నూజివీడు పట్టణంలో తాగునీటి సరఫరా రోజువిడిచి రోజు సాగుతోంది. 2008లో నూజివీడు పట్టణానికి తాగునీటి సరఫరాకు సంబంధించి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రూ.57 కోట్లతో కృష్ణాజలాల తరలింపు పథకాన్ని ప్రకటించి పూర్తిచేసింది. అయితే పైప్‌లైన్ ఎలైన్ మెంట్‌లో లోపాలు కారణంగా నెలలో ఏదో ఒకరోజు తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. పథకం పూర్తయిన నాటినుంచి ఇదే పరిస్థితి నెలకొంది. మరోవైపు పట్టణంలో కృష్ణా జలాలను పూర్తి స్థాయిలో నేటికి అందించలేదు. పట్టణంలోని బాపూనగర్, గొడుగువారి గూడెం ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నేటికి డైరెక్ట్ పంపింగ్ సిస్టమ్ ద్వారానే జరుగుతోంది. విజయవాడ నుంచి నూజివీడుకు నీటి సరఫరా జరిగే 51 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 10 కి.మీ మేర ఎలైన్‌మెంట్‌లో లోపాలు ఉండటంతో ఆ ప్రాంతంలో కొత్తపైప్‌లైన్ ఏర్పాటుతో పాటు పట్టణంలో 6 వేల గృహాలకు తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది. నూజివీడు పట్టణంలో కృష్ణాజలాలు వెళ్ళని, మిగిలిన ప్రాంతాలకు కృష్ణాజలాల తరలింపునకు సంబంధించి అమృత్ పథకంలో భాగంగా దాదాపు రూ.16 కోట్లతో మున్సిపల్ అధికారులు ప్రతి పాదనలు పంపారు. పరిపాలనా ఆమోదం పొంది ఆచరణ లోకి వస్తే నూజివీడు ప్రాంతంలోని అన్ని గృహాలకు నేరుగా కృష్ణా జలాలను అందించే అవకాశం ఉంది. నూజివీడు పట్టణంలో మొత్తం 32 వార్డులు ఉండగా, కేవలం 9 వార్డుల్లో మాత్రమే ప్రతిరోజూ కృష్ణాజలాలను పంపిణీ చేస్తున్నారు. బాపూనగర్, గొడుగువారి గూడెంలలో డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. పంప్‌హౌస్‌ల రిపేర్లు, పైప్‌లైన్ల లీకేజీలు వస్తే మాత్రం ఆ నాలుగురోజుల పాటు తాగునీటి సరఫరా నిలిచి పోతోంది.

అమృత్ పథకంలో ప్రతి ఇంటికి నీరు అందేలా చర్యలు

కృష్ణా జలాలను ప్రతిఇంటికి సరఫరా చేయాలనే లక్ష్యంతో అమృత్ పథకంలో భాగంగా 6 వేల గృహాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రణాళికలను ఉన్నతాధికారులకు పంపాం. పథకం ఆచరణలోకి వస్తే పైప్‌లైన్ ఎలైన్‌మెంట్ లోపాలు ఉన్నచోట నూతన పైప్‌లైన్ నిర్మాణం, శివారు ప్రాంతాలకు సైతం కృష్ణాజలాలను అందించే అవకాశం ఉంది.

- వంశీ, మున్సిపల్ ఏఈ, నూజివీడు

పశు బీమా..రైతుకు ధీమా



పశువులకు బీమా పథకాన్ని కూటమి ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొచ్చింది. కొంతకాలం పాటు నిలిపివేయగా ఈ ఏడాది నుంచి పునరుద్ధరించింది. ఏలూరు జిల్లాలో 5 లక్షలకు పైగా గేదెలు, 2.5 లక్షలుకు పైగా ఆవులు, 9 లక్షలకు పైగా గొర్రెలు, మేకలు, 1.30 కోట్లు కోళ్ళు ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో 45,539 ఆవులు, 1,78,137 గేదెలు ఉన్నట్టు పశు సంవర్థక శాఖ లెక్కల ద్వారా తెలుస్తోంది. ఆయా జీవాల రైతులకు ఇప్పటికే గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

పశువులకు బీమా పథకం పునరుద్ధరణ

30 శాతం రైతు, 70 శాతం ప్రభుత్వం చెల్లింపు

గ్రామాల్లో పాడి రైతులకు అవగాహన

కైకలూరు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతులకు ప్రయోజనకరంగా నిలిచే పశువుల బీమా పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం స్వస్తి పలికింది. 2023 వరకు ఎలాంటి పథకాన్ని పశువులకు అందించకుండా వదిలివేసింది. అక్కడి నుంచి ప్రతీ రైతు తన పశువుకు 30 శాతం బీమా చెల్లిస్తే ప్రభుత్వం 70 శాతం చెల్లించేలా వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చింది. అయితే దీనిలో కొన్ని ఇబ్బందులు కలగడంతో తాత్కాలికంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిలిపుదల చేసింది. రానున్న ఆర్థిక సంవత్సరం 2025-26 నుంచి పశువులకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. 2014 నుంచి 2019 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వంలో పశువులు మృతి చెందితే రూ.30 వేలు నష్టపరి హారాన్ని నేరుగా అందజేసేవారు. ప్రస్తుతం వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు రైతులు ఎక్కువగా పాడిపశువుల పోషణపై ఆధారపడి ఉన్నారు. పాడిపరిశ్రమను కాపా డేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. అనేకమంది రైతులు ఇటీవల గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలను మేపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. రైతులకు ఎంతో ప్రధాన మైన పశువులు వ్యాధులకు గురై మృత్యువాత పడుతుంటాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఈ పరిస్థితిని అధిగమించడానికి కూటమి ప్రభుత్వం బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. అలాగే తుపాన్లు, వరదలు, పిడుగులు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తులు, విద్యుదాఘాతం, వాహనాలు ఢీకొనడం వంటి ప్రమాదాలు, రకాల వ్యాధుల బారినపడిన ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు చనిపోతే సంబంధిత బీమా కంపెనీ నుంచి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటుంది. దీంతో రైతులు తమ పశువులకు బీమా చేయించడం మొదలుపెట్టారు.ఇప్పటికే గ్రామాల్లో రైతులు తమ వాటాగా 30 శాతం చెల్లిస్తున్నారు. మరో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుంది.

● ప్రతీ రైతు వినియోగించుకోవాలి

ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ప్రభుత్వం పశువులకు బీమా పథకాన్ని తీసుకువచ్చింది. ప్రతీ రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతాం. ఇప్పటికే కొంతమంది రైతులు బీమా చెల్లింపులు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కువ జీవాలకు బీమా చేసుకునే విధంగా చర్యలు చేపడతాం.

- జిల్లా పశువైద్యాధికారి, గోవిందరాజులు

టీటీడీకి ఎన్ఆర్ఐ రూ.కోటి విరాళం



కొవ్వూరు/ చాగల్లు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దర్శించుకున్నారు. చాగల్లు మండలం టీడీపీ అధ్యక్షుడు నాదెళ్ళ శ్రీరామ్ సన్నిహితుడు, దుబాయ్‌లో స్థిరపడిన ఎన్నారై వినీత్ దంపతులు స్వామివారికి కోటీ లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి వినీత్, దివ్య దంపతులు టీటీడీ ఈవో వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును గురువారం అందజేశారు.నాదెళ్ళ శ్రీరామ్, మద్దిపట్ల సురేష్, ఆశోక్, పరిటాల గోపాల్, తదితరులు ఉన్నారు.

చేపలు పట్టడానికి వెళ్లి అన్నదమ్ముల మృత్యువాత

» చెరువురులో మునిగిపోయిన తమ్ముడు » రక్షించబోయిన అన్న మృతి



మృతి చెందిన అన్నదమ్ములు చంద్రశేఖర్, విజయకుమార్

చాట్రాయి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మగూడెంలో గురువారం చేపలు పట్టటానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు మొలుగుమాటి చంద్రశేఖర్(30), విజయకుమార్(27) నీటిలో మునిగి మృతి చెందారు. వ్యవసాయ పనులకు వెళ్లివచ్చిన అన్నదములు మధ్యాహ్నం నుంచి జయపురం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లారు. చేపలు పడుతుండగా విజయకుమార్ నీటిలో మునిగి పోతుండడంతో తమ్ముడిని రక్షించడానికి చంద్రశేఖర్ నీటిలో దూకాడు. ఇద్దరు మునిగిపోతుండటంతో వారితో పాటు చేపలు పడుతున్న కొంత మంది అన్నదమ్ముల రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి మృతిదేహాలను వెలికితీయించి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అన్నదమ్ములు మృతి చెందటంతో తుమ్మగూడెం శివారు బిల్డింగ్‌గూడెంలో విషాదం నెలకుంది. అన్నదమ్ముల మృతదేహాలపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల రోదిస్తున్న తీరు చూపరులను కంట తడి పెట్టించింది. మృతులు చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, విజయకుమార్‌కు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. సర్పంచ్ మారెమ్మ, స్థానిక నాయకులు మండలపు రాజారావు, మాదల నరసింహారావు మృతుల కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

బ్యాంక్ ఖాతాల నుంచి బ్యాలెన్స్ కట్

ముదినేపల్లి ఎస్‌బీఐ ఖాతాదారుల్లో అయోమయం

ముదినేపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తమ ఖాతాల్లోని సొమ్ము నిల్వ తగ్గటంపై ముదినేపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి ఖాతాదారులు అయోమయానికి గురవుతున్నారు. ఖాతాల్లోని నిల్వ ఎందుకు తగ్గిందన్నది అర్థం కాక పలువురు ఆందోళన చెందుతున్నారు. బ్యాంక్ బ్రాంచిలో ఖాతాలను చెక్ చేసుకుని స్టేట్‌మెంట్లు తీసుకున్నప్పటికీ ఛార్జీల రూపంలో తగ్గినట్లు చూపిస్తున్నదే తప్ప ఎందుకు తగ్గిందన్నది తెలియడం లేదు. రెండు రోజులుగా 80 మందికి పైగా బ్యాంక్ ఖాతాదారులు ఆందోళనతో బ్యాంక్‌కు వచ్చి తమ ఖాతాల నుంచి సొమ్ము నిల్వ ఎందుకు తగ్గిందీ పరిశీలించాలని బ్రాంచి మేనేజర్‌కు అర్జీలు అందజేశారు. వడాలికి చెందిన ఓ ఖాతాదారు ఖాతాలో రూ.89 వేలు నిల్వ ఉండగా, అతని ఖాతా హోల్డ్‌లో ఉంది. ఆ ఖాతాదారు బ్యాంకుకు వచ్చి విచారించగా, హెడ్డాఫీసులోనే అతని ఖాతా హోల్డ్‌లో పెట్టినట్లు తెలిసింది. ఎందుకు హోల్డ్‌లో పెట్టారో తెలియక ఆ ఖాతాదారు ఆందోళన చెందుతున్నారు. మరి కొందరి ఖాతాలు హోల్డ్‌లో ఉన్నట్లు తెలిసింది. ముదినేపల్లికి చెందిన పి.మోహన సురేష్ కుమార్ ఖాతా నుంచి సొమ్ము తగ్గినట్లు తెలియగా, అతని ఖాతా పరిశీలించి స్టేట్‌మెంట్ తీయగా సీఎంపీ (సివిల్ మనీ పెనాల్టీ) ఛార్జీల కింద రూ.5900 కట్ అయినట్లు కనిపించింది. దీంతో ఆ ఛార్జి ఏమిటో తనకు తెలియదని సురేష్ తెలిపారు. అత్యధిక శాతం ఖాతాదారుల ఖాతాల నుంచి ఈ ఛార్జీల కింద సొమ్ము కట్ అయినట్లు తెలిసింది. తనకు ఎలాంటి ఈఎంఐలు లేకున్నా తన ఖాతా నుంచి రూ.9600 కట్ అయ్యాయని పెయ్యేరుకు చెందిన మొవ్వా మధు తెలిపారు. తనకు రుణ బకాయిలు లేవని తన ఖాతా నుంచి రూ.2250 కట్ అయిందని ముదినేపల్లికి చెందిన మోదుగుమూడి రాజేష్ వాపోయారు. 'ఖాతాదారులు తమ ఖాతాల నుంచి సొమ్ము నిల్వ తగ్గిందని నా దృష్టికి తీసుకొచ్చారు. వారి ఖాతాలను పరిశీలించి వివరాలు హెడ్డాఫీసుకు పంపాం. ఫైనాన్స్ సంస్థల నుంచి రుణాలు తీసుకున్న వారు ఇచ్చిన మాండేట్ ప్రకారం చెల్లింపులు చేయని వారికి మాండేట్ చార్జీ కింద ఖాతా నుంచి సొమ్ములు కట్ అయ్యే అవకాశం ఉంది. మాండేట్ ఫెయిల్ చార్జీ కింద ఖాతా నుంచి సొమ్ములు కట్ అవుతాయి. అయితే బ్రాంచిలో ఈ ప్రాసెస్ జరుగదు. హెడ్డాఫీసులోనే జరుగుతుం'దని మేనేజర్ శివ సూర్యనారాయణ తెలిపారు.

వైభవంగా పెద్దింటమ్మ ఉత్సవాలు



పెద్దింట్లమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

కలిదిండి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలో మూల్లంక పెద్దింట్లమ్మ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌ఐ వెంకటేశ్వరరావు బందోబస్తు నిర్వహించారు.

తపాలా జీవిత బీమా విజయోత్సవ సభ



సభలో మాట్లాడుతున్న డివిజన్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్

కైకలూరు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తపాలా సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని గుడివాడ డివిజన్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. గురువారం కైకలూరు తపాలాశాఖ కార్యాలయంలో తపాల జీవితబీమా విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన తపాల మేళాలో సుమారు 400 కుటుంబాలకు జీవిత బీమా భద్రతను కల్పించామన్నారు. అత్యధిక బీమా పాలసీలు కట్టించినవారికి బహుమతులను అందిం చారు. ఈనెల 14, 15వ తేదీలలో జరుగు తపాలా జీవితబీమా మహామేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సబ్‌డివిజన్ అధికారి కె.సురేష్‌కుమార్, పోస్టుమాస్టర్ కెవిఎస్ రెడ్డి, సిబ్బంది పచ్చిగోళ్ళ దుర్గాప్రసాద్, గోళ్ళ మోహన్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

సహస్ర లింగం గ్రామోత్సవం



కైకలూరు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అయోధ్యలో ప్రతిష్ఠించే సహస్రలింగ గ్రామోత్సవాన్ని కైకలూరులో ఘనంగా గురువారం నిర్వహించారు. కైకలూరు షిర్డిసాయి ధ్యానమందిరం ఆధ్వర్యంలో ఏడు నెలలుగా సహస్రలింగం, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, దుర్గాదేవి, చతుర్థిలింగాలు, నందీశ్వరుడికి విశేష పూజలను నిర్వహించారు. ధ్యానమందిర అధ్యక్షుడు కొండేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన అయోధ్యలో ఈ విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధ్యానమందిర కమిటీ సభ్యులు సీతాల శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

కలిదిండి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలో అమరావతి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ గురువారం వైభవంగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. భారీ అన్న సమారాధన నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరిలు ఆలయానికి మైక్ సెట్ బహూకరించారు. సర్పంచ్ పెరుమాళ్ల భోగేశ్వరరావు, మాజీ సర్పంచ్ గండికోట వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు పెద్దింటమ్మ జాతర



ఆలయంలో భక్తుల రద్దీ

కైకలూరు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కొల్లేటికోట పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాల్లో 6వ రోజు అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. అమ్మవారికి షష్ఠ్యామావరణపూజా, షష్ఠ్యావరణ కళాశార్చణ, పుష్పాలంకరణ, ధూపసేవ, బాలభోగం, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, ఉచిత ప్రసాదం కోళ్లపర్రు గ్రామానికి చెందిన కనుమూరి రంగరాజు, నాగపార్వతీ దంపతులు చేశారు.

భూ రీసర్వే త్వరితగతిన పూర్తిచేయాలి

కలిదిండి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): భూ రీసర్వే త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ రామకృష్ణ అధికారులను ఆదేశించారు. గురువారం వెంకటాపురంలో రీసర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 1100 ఎకరాలకు 500 ఎకరాల భూమి నిజ నిర్ధారణ అయిందన్నారు. ఈనెల 12వ తేదీకల్లా రీసర్వే పూర్తి చేయాలన్నారు. సర్వేయర్ షమీ, వీఆర్వోలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

మండవల్లి మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండవల్లి మండలం కైకలూరు-ఏలూరు రహదారి కాకతీయ నగర్ వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఏలూరు వైపు నుంచి కొబ్బరి బొండాల లోడుతో కైకలూరు వైపుకు వస్తున్న ఆటో కాకతీయ నగర్ వద్దకు వచ్చేటప్పటికి ఎడమ నుంచి కుడివైపుకు వచ్చి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం దారుడిపై బోల్తా పడింది. ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు అవడంతో 108లో ఏలూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మండవల్లి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ప్రహరీ నిర్మాణ పనుల పరిశీలన

ముదినేపల్లి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండల కార్యాలయాల సముదాయం ఆవరణకు ఎట్టకేలకు 30 ఏండ్ల అనంతరం ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. విశాలమైన ఈ ఆవరణలో వివిధ శాఖల మండల స్థాయి కార్యాలయాలకు రూ.6 లక్షల మండల పరిషత్తు నిధులతో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు.నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సాధిక్ పాషా పరిశీలించి పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన

మండవల్లి మార్చి 6(ఆంధ్రజ్యోతి): హెచ్ ఆర్ పాలసీ అమలుకై కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరత్నం, ఎంఐఎస్ కోఆర్డినేటర్ దుర్గాభవానీ, అకౌంటెంట్ భగవాన్, మెసెంజర్ నాగరాజు నిరసన తెలిపారు.



మహిళలకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్న దృశ్యం


ఘనంగా మహిళా దినోత్సవం

నూజివీడు టౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): నూజివీడు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో గురువారం మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించారు. మహిళా హౌస్‌కీపింగ్ సిబ్బంది, భద్రత సిబ్బంది, మహిళా అధ్యాపకులు తదితర సిబ్బందికి క్రీడాపోటీలను, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పోటీలో విజేతలకు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో బహుమతులను అందించారు. మెటాస్ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి ధనలక్ష్మి, శుభప్రియ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ఆగిరిపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఈదర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 55 మందికి ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటీర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్‌బాబు ఆధ్వర్యంలో గుడ్‌సైన్స్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. సర్పంచ్ దొండపాటి అనిత ఏసుపాదం, చిన వెంకటేశ్వరరావు నలుగురు విద్యార్థులకు రూ.500 చొప్పున రివార్డులు అందించారు. కార్యక్రమంలో దొండపాటి కోటేశ్వరరావు, లంకపల్లి ఏంకోజీ, దేవరపల్లి రమేష్, సత్యవర్దన్ బాబి, విద్యా కమిటీ ఛైర్మన్ అంజయ్య, పాఠశాల హెచ్ఎం సందిపాము శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	105, 114, 125
చికెన్ విత్ స్కిన్	200
చికెన్ స్కిన్‌లెస్	210
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	



చాట్రాయి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ గజపతిరావు

చాట్రాయి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చాట్రాయి పోలీ స్టేషన్‌లో గురువారం విద్యార్థినులు, ప్రజలతో ఓపెన్‌హౌస్ నిర్వహించారు. సమాజంలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర, బాధ్యతలు, విధివిధానాలు, ప్రజలకు అందించే సేవలు, వినియోగించే ఆయుధాలు, ప్రజల భద్రత కోసం పోలీసులు చేపట్టే చర్యలను ఎస్సై రామకృష్ణ, ఏఎస్సై గజపతిరావు అవగాహన కల్పించారు. పలువురు విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. తమ విధులపై అవగాహన, పోలీసులు ప్రజల మధ్య సౌహార్ద భావాన్ని పెంపొందించడానికే ఓపెన్‌హౌస్ నిర్వహించినట్లు ఎస్ఐ చెప్పారు.



సెమినార్‌లో పాల్గొన్న కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ల బృందం

పాట్నా సెమినార్‌లో కృష్ణామిల్క్ డైరెక్టర్ల బృందం

చాట్రాయి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): నేషనల్ డెయిరీ డవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతున్న సెమినార్‌లో కృష్ణామిల్క్ యూనియన్ డైరక్టర్ల బృందం పాల్గొంది. అధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని నాణ్యమైన డెయిరీ ఉత్పత్తులు సాధించడం, రైతులకు మంచి ధరతో పాటు సంక్షేమ పథకాల అమలు, వినియోగదారులకు సరసమైన ధరలకు అందించడం, తలసరి వినియోగాన్ని పెంచడం, డెయిరీ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ సదుపాయాలు తదితర అంశాలపై సెమినార్‌లో చర్చ జరుగుతందని డైరెక్టర్లు చెప్పారు. దాసరి బాలవర్ధనరావు, బొట్టు రామచంద్రరావు, నెక్కలపు వాణిశ్రీ, నగేష్, లవణం, శివజ్యోతి తదితరులు సెమినార్‌లో పాల్గొన్నారు.



విద్యార్థులతో హెచ్ఎం తాడి ప్రసాద్

సబ్ జోన్ క్రీడల్లో ఈదులగూడెం విద్యార్థుల ప్రతిభ

ఆగిరిపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన నూజివీడు సబ్‌జోన్ క్రీడల్లో ఈదులగూడెం విద్యార్థులు ఖోఖోలో ప్రథమ స్థానం సాధించారు. బాలుర విభాగంలో డిస్క్‌త్రోలో ముల్లంగి రవీంద్ర ప్రథమ, బాలికల విభాగంలో 200 మీటర్ల రన్నింగ్‌లో పి.లలితా శ్రీవేణి తృతీయ, 200 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్‌లో ఆరేపల్లి అక్షయ ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను హెచ్ఎం తాడి ప్రసాద్ అభినందించారు.

వైసీపీకి నగేష్ రాజీనామా

నూజివీడు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): స్నేహా రైడ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్, రావిచర్ల వైసీపీ నాయకుడు బసవరాజు నగేష్ వైసీపీకి రాజీనామా చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్ అప్పారావు, కోటగిరి హనుమంతురావు శిష్యునిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తాను పాతరావిచర్ల సర్పంచ్‌గా ప్రత్యక్ష, పరోక్ష రాజకీయాల్లో పాల్గొన్నానన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు నాయకత్వంలో పార్టీకి సేవలు అందించానని, తన వ్యక్తిగత కారణాలతో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

చెల్లని చెక్కు కేసులో ఒకరికి జైలు

నూజివీడు టౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): చెల్లని చెక్కు కేసులో ఒకరికి జైలుశిక్ష విధిస్తూ న్యాయాధికారి వేల్పుల కృష్ణమూర్తి తీర్పు ఇచ్చారు. చాట్రాయి మండలం సిగుడిపాడుకు చెందిన నక్కా శ్రీను నుంచి విస్సన్నపేటకు చెందిన పెరుమాళ్ళ వెంకటసతీష్ 2021లో రూ.5 లక్షలు అప్పు తీసుకున్నారు. 2022లో రూ.2 లక్షలకు సతీష్ చెక్కు ఇవ్వగా బౌన్స్ అయింది. నక్కా శ్రీను కోర్టును ఆశ్రయించగా కేసును విచారించిన న్యాయాధికారి వేల్పుల కృష్ణమూర్తి నిందితుడు సతీష్‌కు ఆరునెలలు జైలుశిక్ష, రూ. 3లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

పీఏసీఎస్ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి

నూజివీడు టౌన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): నూజివీడు పీఏసీఎస్‌లో రైతు చెల్లించాల్సిన వడ్డీని తక్కువగా చూపి రుణం మొత్తం చెల్లించినట్లు చూపిన ఇన్‌చార్జి సెక్రటరీపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు వెళ్లింది. ఇన్‌చార్జి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డివిజనల్ సహకార అధికారి ఎం.రవికుమార్‌కు జనసేన నాయకులు ముత్యాల కామేష్ ఫిర్యాదు చేశారు. ఉద్దేశపూర్వకంగా మార్ట్‌గేజ్‌ను రిలీజ్ చేస్తూ సెక్రటరి బ్యాంకును నష్టపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్ మాథ్స్ పరీక్షకు 13 మంది గైర్హాజరు

చాట్రాయి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జడ్పీ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో గురువారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం మాథ్స్ 1ఏ, బోటనీ 1, సివిక్స్ 1 పరీక్షలకు 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈవో బ్రహ్మచారి తెలిపారు. మొత్తం 142 మందికి 129 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎంఈవో చెప్పారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 11868

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234